Published from
Telangana and Andhra Pradesh

PRGI NO.TELTEL/2010/33275

ఎడిటర్- కలకొండ రామకృష్ణ

ప్రజా కేలం

PRAJA KALAM Telugu Daily జాతీయ దినపత్రిక

Digital Editions : www.prajakalam.in., epaper.prajakalam.in , www.magzter.com, www.paperboy.com

శుక్రవారం | 06-11- 2026 | సంపుటి: 17, సంచిక : 216, పేజీలు : 12, వెల : 3/-

7, 8, 9 తేదీల్లో ముఖ్యమంత్రి

కొడంగల్ పర్యటన

రూ.9,100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పో ప్రారంభం

రైతులు, పారిశ్రామికవేత్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు



2



కేసీఆర్ ఐరన్‌లెగ్!

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్

కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ఎండగడతాం

తెలంగాణలో ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమాలు ఉధృతం

హైదరాబాద్, నవంబరు 5 (ప్రజాకలం) :

: ఎన్నికల్లో ప్రజామోదంతో గెలవలేక, వరుస ఓటములను జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ ప్రజాస్వామ్య వ్యవ స్థల విశ్వసనీయతపైనే విషం చిమ్ముతున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్ మండిపడ్డారు. కొన్ని నెలలుగా ఈవీఎంలు, కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు ఓట్ల చోరీ జరిగిందని నిరాధారమైన ఆరోపణలతో వ్యవస్థలను కించపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రజల దీవెనలతో బీజేపీ గెలిస్తే.. తప్పుడు మార్గంలో నెగ్గినట్లు కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని వ్యాఖ్యానించారు. 1975లో ఇందిరాగాంధీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని అలహాబాద్ హైకోర్టు తీర్పునిస్తే, ఆమె రాజీనామా చేయకుండా దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు.

తరువాయి 2వ పేజీలో...

బ్యారేజీలు.. భద్రం

నిపుణుల సూచనల మేరకే పునరుద్ధరణ పనులు

డిసెంబర్‌లో పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేయండి

దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా దిగువ గోదావరి జలాల సద్వినియోగం

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, నవంబరు 5 (ప్రజాకలం) :

కేంద్ర ప్రభుత్వ సంస్థలు, డ్యామ్ సేఫ్టీ నిపుణుల సూచనల ప్రకారమే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న మూడు బ్యారేజీలను సురక్షితంగా తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలపై మంత్రులు, నీటిపారుదల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ప్రాజెక్టును కాపాడాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద నీళ్లున్నా వాటిని లిఫ్ట్ చేయడం లేదనే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని మంత్రులకు సూచించారు. అక్కడ కనిపించే నీటిని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సాంకేతికంగా లిఫ్ట్ చేయడం సాధ్యం కాదని నీటిపారుదల శాఖ ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మేడిగడ్డ నుంచి లిఫ్ట్ చేసిన నీళ్లు ఎల్లంపల్లికి చేరాలంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను మూసివేయాల్సి ఉంటుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నిర్మాణ లోపాలున్న అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను తెరిచే ఉంచాలని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు.

తరువాయి 2వ పేజీలో...





జల సంరక్షణతో పల్లెలకు

ఉపాధి భరోసా

రాష్ట్రవ్యాప్తంగా భారీ కార్యక్రమానికి సన్నాహాలు

2027 జనవరి నుంచి జూన్ వరకు ప్రతి గ్రామంలో ఆరు నెలల కార్యాచరణ

-మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 5 (ప్రజాకలం) :

జలవనరుల పునరుద్ధరణతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భారీ కార్యక్రమానికి సన్నాహాలు చేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు 2027 జనవరి నుంచి జూన్ వరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షలో మంత్రి మాట్లాడారు. రాబోయే వర్షాకాలానికి ముందుగా ఆరు నెలలపాటు చేపట్టే ఈ కార్యక్రమాన్ని నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు సంయుక్తంగా అమలు చేయనున్నట్లు చెప్పారు. గ్రామస్థులను, ముఖ్యంగా వ్యవసాయ కూలీలను పెద్దఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ అవసరమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సవాలును అవకాశంగా మలుచుకొని దీర్ఘకాలం ఉపయోగపడే జలవనరుల ఆస్తులను సృష్టించాలని, ఇప్పటికే ఉన్న సాగునీటి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని చెప్పారు. గ్రామీణ ఉపాధి కల్పనతోపాటు భూగర్భజలాల లభ్యతను మెరుగుపరిచేలా పనుల ప్రణాళిక ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేపట్టేందుకు వీలుగా ఇప్పటికే 355 రకాల పనులతో సమగ్ర జాబితా సిద్ధమైందని మంత్రి తెలిపారు. స్పష్టమైన లక్ష్యం, తగిన ఆర్థిక వనరులు, గ్రామస్థాయిలో సమర్థవంతమైన అమలు ప్రధానాంశాలుగా కార్యక్రమాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...



మృతురాలి ఫైల్ ఫోటో (పసుల కల్పన)

గజ్వేల్‌లో విషాదం

ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరిన 22 ఏళ్ల మహిళ చికిత్స పొందుతూ మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆందోళన

ఆసుపత్రి ఎదుట మృతదేహంతో ధర్నా.. ప్రజ్ఞాపూర్ రహదారిపై రాస్తారోకో

గజ్వేల్ లో ప్రైవేట్ ఆసుపత్రిలలో జిల్లా వైద్యధికారుల తనిఖీ లు కరువయ్యే

బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు, గ్రామస్తుల డిమాండ్

గజ్వేల్, నవంబర్ 05 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్ పట్టణంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రసవం కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన 22 ఏళ్ల మహిళ హైదరాబాద్ అసువత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కుటుంబ సభ్యురాలు మృతి చెందిందని ఆరోపిస్తూ బంధువులు,

తరువాయి 2వ పేజీలో...

ఆసుపత్రి ముందు మృతదేహంతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు



ఆర్ఆర్ ట్యాక్స్‌పై చర్యలేవి?

ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా జవాబు చెప్పాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


హైదరాబాద్, నవంబరు 5 (ప్రజాకలం): రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో కోట్లు దోచుకుంటున్నారంటూ ప్రధాని



మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తరచూ అంటున్నారే గానీ, ఆ వసూళ్లపై ఎందుకు తీసుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఆర్ఆర్ ట్యాక్స్ అంశంపై బీజేపీ నాయకత్వాన్ని గురువారం ఎక్స్ వేదికగా కేటీఆర్ నిలదీశారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్, డెవలపర్‌ను అడిగినా ఆర్ఆర్ ట్యాక్స్ వాస్తవమని తేలిపోతుందని పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్



నా భూములపై ఎటువంటి

విచారణకైనా సిద్ధమే

అయ్యప్ప సొసైటీ నిర్మాణాల్లో అక్రమాలు

హైకోర్టు ఉత్తర్వులను కాదని అడ్డగోలుగా పర్మిషన్లు

ఈ దందాలో సీఎం సోదరుల హస్తం

కాంగ్రెస్ పాలనలో 700 వరకు అక్రమ భవనాలు

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత

హైదరాబాద్, నవంబరు 5 (ప్రజాకలం):

సీఎం రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని అయ్యప్ప సొసైటీని చెరబట్టారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. గ్రౌండ్ వాటర్ లేని ఆ ప్రాంతంలో ఒక్క ఇటుక కూడా పేర్చవద్దనే హైకోర్టు ఉత్తర్వులను కాదని అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సరైన రోడ్లు, నీళ్లు లేక హైదరాబాద్ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పట్టించుకోకుండా సీఎం, ఆయన కుటుంబ సభ్యులు



తరువాయి 2వ పేజీలో...

హైదరాబాద్‌లో మరో

ప్రతిష్ఠాత్మక కేంద్రం ఏర్పాటు

కాస్మోసర్వ్ బేస్-1ను ప్రారంభించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు జితేంద్ర, దుద్దిళ్ల

హైదరాబాద్, నవంబరు 5 (ప్రజాకలం) :

అంతరిక్ష రంగంలో హైదరాబాద్ మరో కీలక ముందడుగు వేసింది. అంతరిక్షంలో పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించడంతోపాటు, కక్ష్యలోనే ఉపగ్రహాలకు మరమ్మతులు చేసే సదవలందించేందుకు దేశంలోనే తొలి ప్రైవేట్ సమగ్ర అంతరిక్ష సవల కేంద్రం హైదరాబాద్‌లో అందుబాటులోకి వచ్చింది. కాస్మోసర్వ్ స్పేస్ సంస్థ ఏర్పాటు చేసిన 'బేస్-1' కేంద్రాన్ని గురువారం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వర్చువల్‌గా, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యక్షంగా ప్రారంభించారు. అంతరిక్షంలో వస్తువులను గుర్తించే స్పేస్ విజన్ ఎఫెక్ట్, మైక్రోగ్రావిటీ సిమ్యులేషన్ సదుపాయాలతో కూడిన ఈ కేంద్రం ప్రపంచంలోనే ఆరోది కావడం విశేషం. ఇందులో ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, పరీక్షించడం, ప్రయోగాలు నిర్వహించడం వంటి కార్యకలాపాలు ఉంటాయి. బేస్-1 ప్రారంభం భారత ప్రైవేట్ అంతరిక్ష



రంగంలో కీలక మైలురాయి అని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. అంతరిక్ష రోబోటిక్స్, ఉపగ్రహాలను చేరుకోవడం, వాటి అనుసంధానం, మిషన్ కంట్రోల్ వంటి సదుపాయాలను ఒకేచోట అందించటం ద్వారా భారత అంతరిక్ష స్టార్టప్‌ల సామర్థ్యాలు పెరుగుతాయని చెప్పారు. ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన చిరంజీవి ఫణీంద్ర, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ప్రముఖ వ్యోమగాములు రాకేశ్ శర్మ, శుభాంశు శుక్లా వీడియో సందేశాల ద్వారా చిరంజీవి ఫణీంద్ర కు అభినందనలు తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

బ్యారేజీలు.. భద్రం

మొదటి పేజీ తరువాయి...

దిగువ గోదావరి నీరు వృథాగా పోకుండా దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా నీటిని లిఫ్ట్ చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. దీంతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టుకు సాగునీరు, తాగునీటిని అందించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ద్వారా ఏడాదికి సగటున 9.57 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే..ఈ మూడేండ్లలో సగటున 18.13 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసినట్లు చెప్పారు. గతంతో పోలిస్తే 89 శాతం అధికంగా గోదావరి నీటిని వాడుకున్నట్లు వివరించారు. అక్టోబర్? నాటికి దేవాదుల ద్వారా 16.71 టీఎంసీలు, సీతారామ ద్వారా 8.10 టీఎంసీలు లిఫ్ట్ చేసి 24.81 టీఎంసీల గోదావరి జలాలను సద్వినియోగం చేసుకున్నామని వివరించారు. ఈ సమావేశంలో మూడు బ్యారేజీల పునరుద్ధరణకు రూపొందించిన ప్రణాళికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ విస్తీర్ణం పెరిగిందని, వరి దిగుబడిలో దేశంలోనే రికార్డు సాధించామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగానే మేడిగడ్డ కుంగిపోయిందని, బ్యారేజీల కుంగుబాటుకు దారితీసిన కారణాలను వివరించారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే కరువు పరిస్థితుల్లోనూ ఇబ్బందులు ఉండేవి కావని, ప్రాణహిత నీటిని తక్కువ ఖర్చుతో ఎల్లంపల్లికి తీసుకువచ్చే అవకాశం ఉండేదని అన్నారు. మూడు బ్యారేజీల పునరుద్ధరణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. బ్యారేజీల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అవసరమైన అనుమతులను త్వరితగతిన పొందేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్న తర్వాత మూడు బ్యారేజీల పరిస్థితిపై ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేయించినట్లు అధికారులు వివరించారు. జాతీయ స్థాయి నిపుణులు, కేంద్ర ప్రభుత్వ సాంకేతిక సంస్థల సహకారంతో అవసరమైన పరిశోధనలు పూర్తి చేసినట్లు తెలిపారు. పునరుద్ధరణకు సంబంధించిన ప్రాథమిక ప్రణాళికలకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని వివరించారు. మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులకు దాదాపు రూ.4,193 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. నిర్మాణ లోపాలకు సంబంధించిన మరమ్మతుల వ్యయాన్ని నిర్మాణ సంస్థలే భరించేలా, అదనపు పనుల వ్యయాన్ని ప్రభుత్వం భరించేలా ప్రతిపాదించినట్లు వివరించారు. పనుల్లో జాప్యం జరగకుండా అన్ని ప్రక్రియలను సమాంతరంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి సూచించారు. పునరుద్ధరణ పనులకు సంబంధించిన తుది అనుమతులను ఈ నెలాఖరులోగా పొందేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ఏడాది చివరిలోగా పనులు ప్రారంభించాలన్నారు. బ్యారేజీల నీటి వినియోగ సామర్థ్యాన్ని పునరుద్ధరించే పనులతో పాటు రక్షణ పనులను రెండు దశలుగా విభజించుకోవాలని చెప్పారు. బ్యారేజీల భద్రతకు సంబంధించిన ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, నిర్మాణ సంస్థల మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, టన్నెల్స్ అండ్ సేఫ్టీ కార్యదర్శి కల్నల్ పరీక్షిత్ మెహ్రా, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసీఆర్ ఐరన్‌లెగ్!

మొదటి పేజీ తరువాయి...

1987లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం జమ్ముకశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లాతో కలిసి ఎన్నికల్లో అవకత వకలకు పాల్పడటం వల్లే అక్కడ తీవ్రవాదం పెచ్చరిల్లిందని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో విధానపరమైన చర్చలకు ఆహ్వానిస్తే హాజరుకాకుండా విదేశాలకు వెళ్లిపోయే రాహుల్ గాంధీ, రోడ్లపై నిలబడి రాజకీయాలు చేయడం సిగ్గుచేటని రామ్ మాధవ్ ఎద్దేవా చేశారు.

స్థానిక సంస్థల్లోనూ..

సర్ ప్రక్రియపై కాంగ్రెస్ పనిగట్టుకుని అవాస్తవాలను ప్రచారం చేస్తోందని రామ్ మాధవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో 1952 నుంచి ఇప్పటివరకు 11సార్లు ఎస్ఐఆర్ చేపట్టారని, చివరిసారిగా 2004లో జరిగిందని తెలిపారు. మర ణించినవారు, నకిలీ ఓటర్లు, అక్రమ వలసదారుల పేర్లను తొలగించడం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో కేంద్ర హోం మంత్రిగా పనిచేసిన ఇంద్రజిత్ గుప్తానే స్వయం గా దేశంలో కోటి 20 లక్షల మంది అక్రమ చొరబాటుదారులు ఉన్నారని పార్లమెంట్‌లో వెల్లడిం చినట్లు గుర్తు చేశారు. అలాంటి అక్రమ ఓట్లను కాపాడుకుని రాజకీయ లబ్ధి పొందడమే కాంగ్రె స్ ఉద్దేశమని, అందుకే సర్ ప్రక్రియపై అనవసర గగ్గోలు పెడుతోందని దుయ్యబట్టారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన అసోంలోని సిల్చార్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 42 స్థానాల్లో బీజేపీ 34 గెలుచుకుందని, కాంగ్రెస్ కేవలం 2 స్థానాలకే పరిమితమైందని తెలిపారు. నాలుగు రాష్ట్రాల్లో బ్యాలెట్ విధానంలో జరిగిన 28 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ 16 గెలిస్తే, కాంగ్రెస్ ఒక్కటే గెలిచిందని, ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 23 పార్టీలు కలిసి సభ పెడితే కనీసం 50 వేల మందిని కూడా సమీకరించలేక కుర్చీలు ఖాళీగా కనిపించాయని విమర్శించారు.

కేసీఆర్ ఐరన్‌లెగ్.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి, తప్పుడు ప్రచారాలను క్షేత్రస్థాయిలో ఎండగడతామని రామ్ మాధవ్ స్పష్టం చేశారు. ఇటీవల భాగ్యనగరంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్న పాదయాత్రకు, నిర్మల్ మహాపాదయాత్రకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి మద్దతు ప్రక టించారని తెలిపారు. 1990 నుంచే సుష్మా స్వరాజ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పాటు కోసం పోరాడి తీర్మానం చేసిన ఘనత బీజేపీదన్నారు. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా చెప్పుకుంటున్న పార్టీ అధినేత.. రాజకీయంగా ఐరన్ లెగ్‌గా మారారని కేసీఆర్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో దేశమంతా తిరిగి థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తానంటూ ఎవరినైతే కలిశారో –బెంగాల్‌లో మమతా బెనర్జీ, ఒడిషాలో నవీన్ పట్నా యక్, చివరకు ఏపీలో జగన్‌మోహన్ రెడ్డి ఓట మి చవిచూశారని, ఆ జాబితాలో చివరకు ఆయ న కూడా అధికారం కోల్పోయి ప్రజల చేతిలో చతికిల పడ్డారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్ర త్యామ్నాయం బీజేపీయేనని, 2028లో తెలంగాణలో అధికారంలోకి వస్తామని ఆయన దీమా వ్యక్తం చేశారు.

జల సంరక్షణతో పల్లెలకు ఉపాధి భరోసా

మొదటి పేజీ తరువాయి...

నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, భూగర్భజల, విద్యుత్ తదితర సంబంధిత శాఖల సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని వివరించారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రధానంగా వినియోగించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న 60:40 నిధుల నిష్పత్తికి అనుగుణంగా పనులను రూపొందించడంతోపాటు అవసరమైన చోట రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహకారం అందిస్తుందని చెప్పారు. కార్యక్రమం అమలుకు అవసరమయ్యే అదనపు నిధులను రాష్ట్ర ప్రభుత్వమే సమకూరుస్తుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఉన్న నీటి వనరుల పునరుద్ధరణ, పునరుజ్జీవమే కార్యక్రమానికి ప్రధాన ప్రాధాన్యంగా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. చిన్ననీటి పారుదల చెరువులు, గ్రామాల్లోని కుంటలు, చెరువులకు నీటిని చేర్చే కాలువలు, సాగునీటి కాలువల్లో పూడిక తొలగింపు చేపట్టేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సంప్రదాయ జలసేకరణ నిర్మాణాల పునరుద్ధరణను కూడా ఇందులో భాగం చేయాలన్నారు.దెబ్బతిన్న తూములు, గేట్ల మరమ్మతులు, పేరుకుపోయిన పూడిక తొలగింపు, పిచ్చిమొక్కలు, ముళ్లపొదల తొలగింపు, చెరువుల నిర్మాణాల మరమ్మతులు వంటి పనులను చేపట్టడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని చెప్పారు. అందుబాటులో ఉన్న జలవనరులను సమర్థంగా వినియోగించుకునేలా పనులను ఎంపిక చేయాలని సూచించారు. నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో పొలాలకు నీటిని చేర్చే పంటకాలువల నిర్మాణం చేపడితే ప్రస్తుతం ఉన్న సాగునీటి నదుపాయాల వినియోగం గణనీయంగా మెరుగుపడుతుందని మంత్రి పేర్కొన్నారు. తద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.చిన్న నదులు, వాగులు, స్థానిక జలప్రవాహాలపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణ అంశాన్ని కూడా సమావేశంలో చర్చించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాల పునర్భరణకు దోహదపడేలా, స్థానికంగా నీటి లభ్యతను పెంచేలా ఈ పనులను వరిశీలించాలని మంత్రి నూచించారు. భూగర్భజలాల పెంపుదల కోసం రాజస్థాన్, మహారాష్ట్రల్లో చేపట్టిన విజయవంతమైన కార్యక్రమాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

నా భూములపై ఎటువంటి విచారణకైనా సిద్ధమే

మొదటి పేజీ తరువాయి...

అక్రమ సంపాదనపైనే దృష్టి పెట్టారని అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అయ్యప్ప సొసైటీలో ని గురుకుల ట్రస్టీ భూముల్లో అక్రమంగా 500 నుంచి 700 వరకు నిర్మాణాలు వెలిశాయని పేర్కొన్నారు. వాటన్నింటికీ సీఎం సోదరులే కమీషన్లు దండుకుని పర్మిషన్లు ఇప్పించారని ఆరోపిం చారు. తాజాగా మరో 80 భవనాలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఈ భూముల్లో రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకపోవటంతో నోటరీల ద్వారా చేయిస్తున్నా రని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతుంటే సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఎవరి ఒత్తిడి కారణంగా ఈ అక్రమాలను చూసి చూడనట్లు వదిలేస్తున్నారంటూ నిలదీశారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రే పెద్ద పెద్ద బిల్డర్లకు సహకరిస్తున్నారని ఆరోపించారు. మూసీ గర్భంలో నిర్మాణాలు చేపట్టిన ఆదిత్య బిల్డర్స్‌కు అదే మూసీలో మరో మూడు ప్రాజెక్ట్ లు చేపట్టిన పట్టించుకోవటం లేదన్నారు. ఆదిత్య బిల్డర్స్ వాళ్ళు సీఎం ఇద్దరు సోదరులకు చెరొక విల్లా ఇవ్వటంతోనే వారికి పర్మిషన్లు ఇచ్చారన్నారు. ఈ విధంగా అడ్డదిడ్డంగా దోచుకుంటున్న వారిని ప్రకృతి కూడా క్షమించదని హెచ్చరించారు. అయ్యప్ప సొసైటీలో భూములు, ఫ్లాట్లు కొనవద్దని ప్రజలకు కవిత సూచించారు. నెలరోజుల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆ తర్వాత తామే వాటికి రెడ్ మార్కింగ్ చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఆర్టీఐ ఉండి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మొత్తంగా 18 వేల అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ఢిల్లీలో ధర్నా చేస్తే అమిత్ షా హైదరా బాద్ వచ్చికౌంటర్ రాజకీయాలు చేశారే తప్ప తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. పైగా జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో గెలుస్తామం టూ బీరాలు పోవ డం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నగరా నికి ఏమీ చేయని బీజేపీ నాయకులు నీళ్లు లేని బావిలో దూకాలని సూచించారు. దేశంలో 13 కోట్ల మంది విదేశీయులున్నారంటున్న అమిత్ షా, బీజేపీ రెండు సార్లు వాళ్ల ఓట్లతోనే గెలిచిందా చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. తన వద్ద ఇంచు అసైన్డ్, ఇనాం భూములు ఉన్న సరే ప్రభుత్వానికే రాసిస్తా అని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రజలు విద్యుత్ కోతలతో అల్లాడు తున్నారని, దీనిపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున మహిళలు ఓటు నమోదు చేసుకోని తమకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో మరో ప్రతిష్ఠాత్మక కేంద్రం ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...

చౌకైన స్పేస్‌టెక్ హబ్‌గా హైదరాబాద్

అంతరిక్ష వ్యర్థాలను తొలగించేందుకు కాస్మోసర్వ్ లాంటి సంస్థలు ముందుకు రావడం గొప్ప పరిణామం అని మంత్రి శ్రీధర్‌బాబు కొనియాడారు. అంతరిక్ష ఆవిష్కరణల్లో హైదరాబాద్ దేశానికే దిశానిర్దేశం చేస్తోందన్నారు. నగరంలో ఇప్పటికే 30కి పైగా స్పేస్‌టెక్ కంపెనీలు ఉన్నాయని, వీటిలో దేశంలోనే తొలి స్పేస్‌టెక్ యూనికార్న్‌తోపాటు త్వరలో యూనికార్న్ స్థాయికి చేరనున్న మరికొన్ని సంస్థలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరో స్పేస్, రక్షణ రంగాలు, 52 జాతీయ పరిశోధనా ప్రయోగశాలలు, 15 లక్షల మంది ఇంజినీర్ల నైపుణ్యం, స్థానికంగా దాదాపు 90 శాతం విడిభాగాల అవసరాలను తీర్చగల సరఫరా వ్యవస్థ ఈ అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత తక్కువ వ్యయంతో అంతరిక్ష సాంకేతికతను అందించే కేంద్రంగా హైదరాబాద్ ఎదుగుతోందన్నారు. ఈ రంగంలోని ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రత్యేకంగా స్పేస్ సిటీని ఏర్పాటు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు. కాస్మోసర్వ్ స్పేస్ తన తొలి ఏడాదిలోనే పలు మైలురాళ్లను అధిగమించిందని సంస్థ వ్యవస్థాపకుడు, సీఈవో చిరంజీవి ఫణీంద్ర తెలిపారు.

భారత రాకెట్ ద్వారా తొలి పేలోడ్‌ను అంతరిక్షంలోకి పంపడంతోపాటు, సీడ్ ఫండింగ్ సమీకరించామని చెప్పారు. గగన్‌యాన్, భారతీయ అంతరిక్ష కేంద్రం (బీఏఎన్), భవిష్యత్తులో ప్రయోగించే ఉపగ్రహాల కోసం అంతరిక్ష కక్ష్యలను వినియోగించుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడంలో బేస్-1 కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఆర్ఆర్ ట్యాక్స్‌పై చర్యలేవి?

మొదటి పేజీ తరువాయి...

ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో చదరపు అడుగుకు రూ. 200 వసూలు చేస్తున్నది వాస్తవమని, ఈ విషయం రియల్ ఎస్టేట్ రంగంలోని ప్రతి ఒక్కరికీ తెలుసని స్పష్టం చేశారు. ఈ విషయం కేంద్రంలోని బీజేపీ అగ్రనాయ కత్వానికి తెలియడం లేదా ప్రశ్నించారు. మోదీ, అమిత్ షాలు స్వయంగా ఈ అంశంపై ఆరోపణలు చేస్తున్నప్పుడు వాటిపై చర్యలు తీసుకోవా ల్సిన బాధ్యత లేదా? అని నిలదీశారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ ప్రస్తావించడం తప్ప ఈ వ్యవ హారంపై తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటో ప్రజలకు చెప్పాలని కోరారు. తన ఏబీవీపీ చోటా భాయ్ రేవంత్‌పై బడా భాయ్ మోదీ ఎప్పటికీ చర్య లు తీసుకోరని ఎద్దేవా చేశారు. రేవంత్, రాహుల్‌పై కోట్ల రూపాయల దోపిడీ ఆరోపణలు చేస్తున్న బీజేపీ నేతలు, అదే అంశంపై చర్యలు తీసుకోవడం లో మాత్రం ఎందుకు వెనుకంజ వేస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతలవి ఉత్త మాటలేనని పేర్కొ న్నారు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న అంతర్గత అవగాహనే ఈ వైఖరికి కారణమని తెలిపారు. ఆ అవగా హన వల్లే ఈ నిష్క్రియావరత్వం కొనసాగుతున్నదా? అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్‌లో చేరిన నల్ల వినయ్‌రెడ్డి

బీఆర్ఎస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయి. నిర్మల్ జిల్లా యువ నాయకుడు నల్ల వినయ్‌రెడ్డి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిర్మల్ జిల్లాలోని లక్ష్మణచాంద మండలంలో నల్ల వినయ్ రెడ్డికి, ఆయన కుటుంబానికి మంచి గుర్తింపు ఉంది. భీమిరెడ్డి మనవడిగా వినయ్ రెడ్డికి రాజకీయ నేపథ్యం ఉండటంతో పాటు, స్థానికంగా వారి కుటుంబానికి బలమైన పరిచయాలు, ప్రజల్లో ఆదరణ ఉన్నాయి. యువ నాయకుడిగా వినయ్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం నిర్మల్ జిల్లాలో పార్టీకి మరింత బలం చేకూర నుంది. ఈ నెల 11న నిర్మల్‌లో కేటీఆర్ ఆధ్వర్యం లో రైతు గర్జన బహిరంగ సభ జరగనుంది. ఈ నేపథ్యంలో పార్టీలోకి యువ నాయకుల చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

7, 8, 9 తేదీల్లో ముఖ్యమంత్రి కొడంగల్ పర్యటన

హైదరాబాద్, నవంబరు 5 (ప్రజాకలం) :

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నవంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించడంతో పాటు రూ.9,100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. పూర్తయిన భవనాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.

నవంబర్ 7వ తేదీ (శనివారం)

ముఖ్యమంత్రి ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 11 గంటలకు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట చేరుకుంటారు.

ఉదయం 11.10 గంటలకు హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రదర్శన స్టాళ్లను సందర్శిస్తారు.

మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి సమావేశంలో పాల్గొంటారు. ఒంటి గంట నుంచి 2 గంటల వరకు పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు.

మధ్యాహ్నం 3 గంటలకు హకీంపేట నుంచి రోడ్డు మార్గంలో కొడంగల్ నివాసానికి బయలు దేరుతారు. రాత్రి కొడంగల్‌లో బస చేస్తారు.

నవంబర్ 8వ తేదీ (శనివారం)

ఉదయం 9.15 గంటలకు కొడంగల్ నివాసం నుంచి బయలుదేరి హకీంపేట చేరుకుంటారు.

9.30 నుంచి 10.20 గంటల వరకు స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమవుతారు. 10.20 గంటలకు పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. ఉదయం 10.30 కు లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.81 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన.

ఉదయం 10.45 కు హకీంపేటలో రూ.4 కోట్లతో నాట్కో సంస్థ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభిస్తారు.

ఉదయం 11 కు రూ.2.35 కోట్లతో నిర్మించిన హకీంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11.30 గంటలకు బొంరాస్‌పేటలో రూ.4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను, 11.45 గంటలకు రూ.3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం 12.15 గంటలకు కొడంగల్‌లో రూ.3.80 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం 12.45 గంటలకు దుద్యాలలో రూ.3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను, 1.15 గంటలకు రూ.12 కోట్లతో నిర్మించిన సమీకృత మండల కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 1.40 గంటలకు కోస్గి మండలం నాచారం గ్రామంలో రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2కు శంకుస్థాపన చేస్తారు. ఈ రహదారిని ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కొత్తవాల్‌గూడ నుంచి నాచారం వద్ద జాతీయ రహదారి 167ఎన్ వరకు నిర్మించనున్నారు.మధ్యాహ్నం 2 గంటలకు కోస్గిలో రూ.6 కోట్లతో నిర్మించిన సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 2.45 గంటలకు దౌల్తాబాద్ మండలం బాలంపేటలో రూ.2.35 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3.30 గంటలకు దౌల్తాబాద్‌లో రూ.4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభిస్తారు.

గజ్వేల్‌లో విషాదం







మొదటి పేజీ తరువాయి...

గ్రామస్తులు ఆందోళనకు దిగారు.వివరాల్లోకి వెళ్తే.. వర్గల్‌కు చెందిన పసుల కల్పన ప్రసవం కోసం గజ్వేల్‌లోని ఆర్వీఆర్ ఆసుపత్రిలో చేరింది. ఈ క్రమంలో వైద్యులు ఆమెకు శస్త్రచికిత్స నిర్వహించారు. అయితే ఆపరేషన్ అనంతరం మూత్ర విసర్జనకు సంబంధించిన సమస్య తలెత్తడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఆమెను హైదరాబాద్‌కు తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం కల్పన మృతి చెందింది.కల్పన మృతికి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు,బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని గజ్వేల్‌కు తీసుకొచ్చి ఆర్వీఆర్ ఆసుపత్రి ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.దీంతో రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మాట్లాడుతూ.. గతంలోనూ ఈ ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.అయినప్పటికీ సంబంధిత వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గజ్వేల్ పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించి,వైద్య సేవల నాణ్యతను పర్యవేక్షించాలని కోరారు.ఆసుపత్రి ఎదుట టెంట్ ఏర్పాటు చేసి మృతదేహంతో బైఠాయించిన బంధువులు, గ్రామస్తులు అంతిమ దీవం వెలిగించి నిరసన తెలిపారు. కల్పన మృతిపై సమగ్ర విచారణ జరిపి, ఘటనకు బాధ్యులుగా తేలిన వైద్యులు,ఆసుపత్రి సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు తగిన పరిహారం అందించాలని కోరారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించబోమని వారు స్పష్టం చేశారు. కల్పన మృతితో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

ఆదర్శంగా నిలిచిన సర్పంచ్

- తానే ట్రాక్టర్ నడిపి చెత్త తరలింపు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి నవంబర్ 5 (ప్రజా కలం) గ్రామ పరిశుభ్రత విషయంలో ప్రజాప్రతినిధి బాధ్యతాయుతంగా వ్యవహరించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మెట్‌పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో పంచాయతీ చెత్త ట్రాక్టర్ డ్రైవర్ అనారోగ్యానికి గురై కొద్దిరోజులుగా విధులకు హాజరుకాకపోవడంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో చెత్త పేరుకుపోయింది. ఈ విషయాన్ని గమనించిన గ్రామ సర్పంచ్ కడారి రాజేష్ సమస్య పరిష్కారం కోసం ఎదురుచూడకుండా తానే స్వయంగా రంగంలోకి దిగారు. ట్రాక్టర్ డ్రైవింగ్ సీట్లో కూర్చొని సిబ్బందితో కలిసి గ్రామంలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు. గ్రామ పరిశుభ్రత కోసం హోదాను పక్కనపెట్టి స్వయంగా శ్రమించిన సర్పంచ్ కడారి రాజేష్ చొరవను గ్రామస్థులు అభినందించారు. ప్రజాప్రతినిధి అంటే ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాకుండా అవసరమైన సమయంలో స్వయంగా ముందుకు రావాలనే సందేశాన్ని చాటిచెప్పిందని స్థానికులు పేర్కొన్నారు.

మేజిస్ట్రేట్ కు వీడ్కోలు

- సేవలను కొనియాడిన ధర్మపురి బార్ అసోసియేషన్



జగిత్యాల్ ప్రతినిధి నవంబర్ 5(ప్రజా కలం)

బదిలీపై వెళ్తున్న ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి వై. జానకికి ధర్మపురి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జడ్జి జానకిని శాలువాతో సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండెల రమేశ్, ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేశ్ మాట్లాడుతూ ధర్మపురిలో జడ్జిగా వై. జానకి అందించిన న్యాయ సేవలు ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. న్యాయపరమైన అంశాల్లో ఆమె చూపిన నిబద్ధత, సేవలను వారు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మామిడాల శ్రీకాంత్ కుమార్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి, రౌతు రాజేశ్, అలుక వినోద్ కుమార్, న్యాయవాదులు గూడ జితేందర్ రెడ్డి, కస్తూరి శరత్ కుమార్, కలమడుగు కీర్తి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన జీవన్ రెడ్డి



గొల్లపల్లి నవంబర్ 05 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం శంకర్రావుపేట గ్రామానికి చెందిన ఎల్‌ఐసి బార్ జిల్లా అధ్యక్షుడు ఏనుగుర్తి వెంకటస్వామి తల్లి రామవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట న్యాయవాది తాండ్ర సురేందర్ సర్పంచ్ గోలిగంగారెడ్డి, మాజీ సర్పంచ్ లు గంగరాజశీ, నేరెళ్ల గంగారెడ్డి, బలభక్తుల కిషన్,మాజీ ఎంపిటిసి భీమా సత్తన్న, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి, నేరెళ్ల రాజిరెడ్డి ,ఆవారి చందు, గాజుల నగేష్ ,సరసానికి చుక్కారెడ్డి ,రాజమౌళి గడ్డం అనిల్ రెడ్డి ఎన్నిగంటి తిరుపతి తదితర నాయకులు ఉన్నారు

నవంబర్ 10న చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి: సిపిఐ

బెల్లంపల్లి ,నవంబర్ 5, (ప్రజాకలం) ప్రతినిధి మంచిర్యాల జిల్లా,బెల్లంపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం లో నవంబర్ 10న చలో కలెక్టరేట్ కరపత్రాలను గురువారం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ,బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగశీ మల్లేష్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య,పట్టణ కార్యదర్శి ఆడవు రాజమౌళి మాట్లాడుతూ....ఎల్ నినో ప్రభావం వలన తీవ్రశీగా నీటి ఎద్దడి కారణంగా పంటలు దెబ్బతిని కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. పంట సాగు చేస్తున్న రైతులు, కౌలుదారులు నష్టపోయారు. ప్రభుత్వం కరువు ప్రభావిత ప్రాంతంగా గుర్తించి మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని తెలిపారు. వ్యాపారస్తులు సరుకులను బ్లాక్ మార్కెటింగ్ చేస్తూ ధరలు పెంచుతూ ప్రజలను దోపిడీ చేసే అవకాశం ఉందని ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి, నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రిస్తూ తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు నిత్యవసర వస్తువులు ఉచితంగా సరఫరా చేయాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని,పశువులకు మేత తాగునీరు అందించి పసు పోషకులను ఆదుకోవాలని, సాగునీరు,తాగునీరు సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలనీ నవంబర్ 10న మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిపే ధర్నాలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజం, మేకల రాజేశం, నాయకులు కే తిరుపతి, జి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



కరువుతో ఎండిన వరి పొలాలు..

రైతులను వెంటనే ఆదుకోవాలి - ఎకరానికి రూ.30 వేల పంట నష్టపరిహారం చెల్లించాలి

పంట నష్టంపై తక్షణమే అంచనాలు సిద్ధం చేయాలి

రైతు కుటుంబాలకు ఉపాధి హామీ పనిదినాలు పెంచాలి - మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి





మెట్‌పల్లి:(కోరుట్ల)ప్రతినిధి నవంబర్ 5(ప్రజా కలం) కరువు పరిస్థితులతో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ సీనియర్ నాయకుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు గురువారం జగిత్యాల జిల్లా సీపీఐ నాయకుల బృందం మెట్‌పల్లి మండలం రంగారావుపేట గ్రామంలో పర్యటించింది. గ్రామంలో ఎండిపోయిన వరి పొలాలను చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న విశ్వనాథం పరిశీలించి రైతులతో మాట్లాడారు. కరువు కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కరువు కారణంగా వరి పంటలు ఎండిపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి రాని పరిస్థితి నెలకొందని చాడ వెంకట్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని కోరారు. ఆలస్యం చేయకుండా నష్టపరిహారం అందించి రైతులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.కరువు ప్రభావిత ప్రాంతాల్లో రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఉపాధి హామీ పథకం పనిదినాలను పెంచాలని చాడ వెంకట్‌రెడ్డి కోరారు. సన్న, చిన్నకారు, కౌలు రైతుల కుటుంబాలకు ఉపాధి కల్పించేలా గ్రామాల్లో విస్తృతంగా పనులు చేపట్టాలని సూచించారు.

బియ్యం ధరల పెంపుపై చర్యలు తీసుకోవాలి

ఎల్‌నినో ప్రభావం పేరుతో కొందరు దళారులు బియ్యం ధరలను కృత్రిమంగా పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన విమర్శించారు. కిలో బియ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకులు ప్రజలకు అందుబాటు ధరల్లో లభించేలా ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని కోరారు.

చాడ వెంకట్ రెడ్డికి సన్మానం..


రంగారావుపేట గ్రామ పంచాయతీని సందర్శించిన చాడ వెంకట్‌రెడ్డికి గ్రామ సర్పంచ్ గుర్రాల బాలరాజు శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునుగురు హనుమంతు, ఎండీ అక్రం, వెన్న సురేశ్, రాదక్క, ఏఐటీయూసీ బీడీ కార్మిక సంఘం అధ్యక్షుడు సుతారీ రాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఏశమేణి గణేశ్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఉస్మాన్, ఖాతా వినయ్, సత్తక్క, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చిన్న వయసులోనే సాఫ్ట్‌వేర్ రంగంలో ఎడ్ల విశ్వేష్ ప్రత్యేక గుర్తింపు

-10 సంవత్సరాలకే యూట్యూబ్ ఛానల్ ప్రారంభించి

- 15 ఏళ్లకే అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రాజెక్టులు

- పైథాన్ మేడ్ ఈజీ పుస్తకం రచించి, ఓమ్ని లింగో యాప్, హైపర్ వైజర్ రూపకల్పన



ఎండపల్లి, నవంబర్ 05 : (ప్రజా కలం ప్రతినిధి) ఎండపల్లి మండల తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ కుమారుడు ఎడ్ల విశ్వేష్ వయస్సు 15 సంవత్సరాలు ఆలోచనల నుంచి రూపుదిద్దుకున్న సాంకేతిక టెక్నాలజీ రంగంపై చిన్నతనం నుంచే కంప్యూటర్ సాంకేతికతపై ఆసక్తి పెంచుకుని, స్వయం కృషితో సాఫ్ట్‌వేర్ రంగంలో వినూత్న ప్రయోగాలు చేసి 10 సంవత్సరాల వయసు లోపే యూట్యూబ్ ఛానల్ ప్రారంభించి జాతీయ అంత ర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రాజెక్టులు చేస్తు, ఓమ్ని లింగో యాప్ తో 52 భాషలకు వారధిగా నిలిచిన ఎడ్ల విశ్వేష్ కరీంనగర్ కు చెందిన యువ ప్రతిభా వంతుడు ఎడ్ల విశ్వేష్ ప్రతిభ ఇప్పుడు ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ఆయన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం, పైథాన్ మేడ్ ఈజీ నూతన పుస్తకాన్ని రచించి ఆవిష్కరణల ప్రస్థానాన్ని పరిచయం చేశాడు. విశ్వేష్ ఆలోచనల నుంచి రూపుదిద్దుకొని చిన్నతనం నుంచే సాంకేతిక టెక్నాలజీ కోడింగ్‌పై ఆసక్తి పెంచుకున్న విశ్వేష్ చిన్నతనం నుంచే కంప్యూటర్లు, ప్రోగ్రామింగ్‌పై ప్రత్యేక ఆసక్తి ఉంది. కేవలం పదేళ్ల వయసు లోనే యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించి, 15 ఏళ్లకే పైథాన్ ప్రోగ్రామింగ్‌లోని పైగేమ్ సాయం తో సొంతంగా గేమ్‌లను విశ్వేష్ రూపొందించాడు. ఇప్పటివరకు తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా 110కి పైగా వీడియోలు, 65కి పైగా లైవ్‌స్ట్రీమ్‌లు నిర్వహించి తన సాంకేతిక నైపుణ్యాన్ని చాటుకున్నాడు. ప్రస్తుతం సి, ఎక్స్ 86-64 అసెంబ్లీ, కోట్లిన్ వంటి ప్రోగ్రామింగ్ ఓమ్నిలింగో యాపు ద్వారా 52 భాషల్లో వారధిగా నిలిచి సిస్టమ్ సాఫ్ట్‌వేర్, ఆండ్రాయిడ్ యాప్‌లను రూపొందిస్తూ స్వతంత్ర డెవలపర్‌గా, వ్యవస్థాప కుడిగా ఎదుగుతు ఐఐ ఎస్సీ, ఐఐటీ కార్య క్రమాల్లోనూ భాగస్వామ్యం సాఫ్ట్‌వేర్ రంగానికే పరి మితం కాకుండా సెమీ కండక్టర్, నానోటెక్నాలజీ వంటి ఆధునిక విజ్ఞాన రంగాలపై కూడా విశ్వేష్ ఆసక్తి కనబరిచాడు.

బెంగళూర్ లోని ప్రతి ష్ఠాత్మక భారతీయ విజ్ఞాన సంస్థ ఐఐ ఎస్ సి లో సిఈ ఎన్ఎస్ఈ ఆధ్వర్యం లో నిర్వహించిన సెమీకండక్టర్ టెక్నాలజీ సమ్మర్ స్కూల్ తో పాటు మెట్రాలజీ, నానో టెక్నాలజీ వర్క్‌షాప్‌లో పాల్గొన్నాడు. ఐఐటీ బాంబే లో నిర్వహించే టెక్‌ఫెస్ట్ శిక్షణా కార్యక్రమానికి కూడా ఆహ్వానం అందుకున్నాడు. పైథాన్ నేర్చుకోవడాన్ని సులభతరం చేసే పుస్తకం విశ్వేష్ రచించిన పైథాన్ మేడ్ ఈజీ బిగిన్నర్ టు అడ్వాన్స్‌డ్ అమెజాన్ కిండిల్ లో అందుబాటు లో ఉంది. ప్రోగ్రామింగ్‌పై కనీస అవగాహన లేని వారు సైతం ప్రాథమిక స్థాయి నుంచి అడ్వాన్స్‌డ్ స్థాయి వరకు పైథాన్ నేర్చుకునేలా ఎడ్ల విశ్వేష్ ఈ పుస్తకాన్ని రూపొందించాడు. క్లిష్టమైన సాంకేతిక అంశాలను రోజువారీ జీవితంలోని ఉదాహరణల తో వివ రించడం దీని ప్రత్యేకత అంతేకాకుండా అనేక ప్రాక్టికల్ ప్రాజెక్టులు, సాధన ప్రశ్నలు, ప్రాక్టీస్ సెట్లను పొందుపరిచి విద్యార్థుల్లో టెక్నాలజీ కోడింగ్‌పై ఆసక్తి పెంపొందించే ప్రయత్నం చేశాడు. 52 భాషల కు ఓమ్ని లింగో యాప్ ను తయారుచేసి ప్లే స్టోర్ రూపొందించాడు. 2025 అక్టోబర్ లో ప్రారంభించిన ఓమ్ని లింగో ఆండ్రాయిడ్ యాప్ విశ్వేష్ మరో వినూత్న ఆవిష్కరణ. ఫోన్ కెమెరా ద్వారా కనిపించే అక్షరాలను గుర్తించి చదివి వినిపించడం, అనువ దించడం, వాటి అర్థాన్ని వివరించడం ఈ యాప్ యొక్క ప్రత్యేకత ఇంటర్ నెట్ సదుపాయం లేకున్నా ఆఫ్‌లైన్‌లో పనిచేస్తుంది. కృత్రిమ మేధస్సు ఏఐ ఆధారిత సారాంశాలను కూడా విశ్వేష్ ఫోన్ లోనే రూపొందించే సదుపాయం ఇందులో పొందు పరిచాడు చదవడం లో ఇబ్బందులు ఎదుర్కొనే వారికి, భిన్న భాషల మధ్య సంభాషించే వారికి ఈ యాప్ ఎంతో ఉపయోగ పడేలా విశ్వేష్ రూపొందించాడు. ఈథర్ సొంతంగా నిర్మిస్తున్న హైపర్‌వైజర్ 2026 మార్చి నుంచి ఈథర్ పేరుతో టైప్-1 హైపర్‌వైజర్ అభివృద్ధిపై విశ్వేష్ ప్రత్యేక దృష్టి సారించాడు. ఒకే కంప్యూటర్ పై అనేక వర్చువల్ కంప్యూటర్లను నేరుగా హార్డ్‌వేర్ ఆధారంగా నిర్వహించే సాంకేతిక టెక్నాలజీ వ్యవస్థే హైపర్ వైజర్ ఇందుకోసం సొంత బూట్‌లోడర్, మెమరీ మేనేజ్‌మెంట్, ఎక్స్‌టెండెడ్ పేజ్ టేబుల్స్ వంటి కీలక వ్యవస్థలను రూపొందిస్తూ సి, ఎక్స్ 86-64 అసెంబ్లీ భాషల్లో ప్రాజెక్టును అభి వృద్ధి చేస్తున్నాడు. ఇంటెల్ వీటి-ఎక్స్, ఏఎండి-వి వంటి వర్చువ లైజేషన్ సాంకేతికతలను ఉప యోగిస్తున్నాడు. పెద్ద సాంకేతిక సంస్థలు చేపట్టే స్థాయి ప్రాజెక్టును విశ్వేష్ స్వయంగా నిర్మించడం ఆయన పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ ప్రాజెక్టును భవిష్యత్తు లో ప్రొడక్షన్ స్థాయికి తీసుకెళ్లేందుకు చిన్న డెవలపర్ల బృందంతో కలిసి పనిచేయాలన్నది ఆయన లక్ష్యం. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను గిట్ హబ్ లోనూ అందు బాటులో ఉంచాడు.

సాంకే తికతను సామాన్యులకు చేరువ చేయడమే లక్ష్యం పైథాన్ పుస్తకం, ఓమ్ని లింగో యాప్, ఈథర్ హైపర్‌వైజర్ ఈ మూడు విభిన్న రంగాలకు చెంది నవిగా కనిపించినప్పటికీ వీటి వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే. క్లిష్టమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సులభతరం చేసి సామా న్యులకు, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రావడం. భాషా అవరోధాల ను తొలగించడం, ఆధునిక కంప్యూటింగ్ రంగంలో కొత్త అవకాశాలను సృష్టించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులకు విద్యార్థులకు ఉపయోగ పడే సాంకేతిక సాధనాలను రూపొందించాలన్నదే విశ్వేష్ ఆశయం. చిన్న వయసులోనే స్వయం కృషితో అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తూ, పుస్తక రచన నుంచి సాఫ్ట్‌వేర్ ఆవిష్కరణల వరకు తనదైన ముద్ర వేస్తున్న ఎడ్ల విశ్వేష్ ప్రతిభ యువతకు స్ఫూర్తిదాయ కంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా అధికారులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

ప్రజల కష్టాలు తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బెల్లంపల్లి, నవంబర్5, (ప్రజాకలం) ప్రతినిధి మంచిర్యాల జిల్లా,బెల్లంపల్లి పట్టణంలోని ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ



పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సెక్రెటరీయట్ సాక్షిగా మార్కెట్లో ధరల పెరుగుదల, ఎల్ నినో ప్రభావం వల్ల ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించడానికి ఇబ్బంది పడుతున్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని మరికొన్ని నిత్యవసర సరుకులు ఇవ్వాలని అధికారులకు ఆదేశించినప్పటికీ నిత్యవసర సరుకులు ఇవ్వకపోవడం చాలా బాధాకరం అని పేర్కొన్నారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆరు నిత్యవసర సరుకులలో, కందిపప్పు, పామ్ ఆయిల్, చక్కెర, చింతపండు, కారప్పొడి,పసుపు వంటి సరుకులను రేషన్ కార్డుదారులకు ఇవ్వాలనే మాటను పేపర్ ప్రకటనలకు మాత్రమే ప్రమితమయ్యాయని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏవైతే బియ్యంతో పాటు ఆరు నిత్యవసర సరుకులు ఇస్తామని హామీ ఇచ్చారో ఆహామీలను నిలబెట్టుకోవాలన్నారు.పేద ప్రజలు,బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, రాజేష్, ఆకాష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు....

2047 లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర

- మెట్‌పల్లిలో బీజేవైఎం ఆధ్వర్యంలో యువ సంవాద్



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి నవంబర్ 05 (ప్రజాకలం): వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని బీజేవైఎం నాయకులు పిలుపునిచ్చారు. బీజేవైఎం మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో యువ సంవాద్--వికసిత్ భారత్-2047 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఇట్టేడి రాజు (శేఖర్ రెడ్డి) అధ్యక్షత వహించగా, బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొనికేల నవీన్, ఉపాధ్యక్షుడు బొడ్ల ఆనంద్ పాల్గొన్నారు. 2047 నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పమే వికసిత్ భారత్-2047 లక్ష్యమని నాయకులు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో యువత భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం చదవడం కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన వికసిత్ భారత్ సంకల్పాన్ని ముఖ్యంగా కళాశాల విద్యార్థుల్లోకి తీసుకెళ్లడమే యువ సంవాద్ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. "నేటి యువత ఆలోచనే రేపటి భారత నిర్మాణం. యువతలో చైతన్యం, బాధ్యత, నైపుణ్యం, దేశభక్తి పెంపొందితేనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారమవుతుంది" అని నాయకులు అన్నారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి కల్లికోట శ్రీకాంత్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గుండవేని శేఖర్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు శంభోజి వివేక్, కోశాధికారి గణేష్ హరికృష్ణ, కార్యవర్గ సభ్యులు బండి నరసింహులు, పిప్పర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఖాదీ కాంప్లెక్స్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

- బీజేపీ కౌన్సిలర్ బొడ్ల రమేష్ డిమాండ్

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి నవంబర్ 05 (ప్రజాకలం):-పట్టణంలోని వెల్లుల్ల రోడ్డులో ఉన్న ఖాదీ కాంప్లెక్స్‌లో జరుగుతున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ విచారణ చేపట్టాలని బీజేపీ కౌన్సిలర్ బొడ్ల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని 16వ వార్డు బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖాదీ కాంప్లెక్స్‌లోని షాపుల నిర్మాణానికి మున్సిపల్ అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.



దీంతో మున్సిపాలిటీకి ప్రతి సంవత్సరం లక్షల రూపాయల ఆదాయం నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా షాపుల నిర్మాణం అనంతరం ఒక్కో షాపుకు లక్షల రూపాయల డిపాజిట్లు వసూలు చేశారని, సబ్‌లీజ్ పేరుతో కొందరు అక్రమంగా డిపాజిట్లు, అద్దెలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఖాదీ యాజమాన్యం అందదండలతోనే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఖాదీ కాంప్లెక్స్‌లోని నిర్మాణాలు, లీజులు, డిపాజిట్లు, అద్దెలు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ వ్యవహారంపై వెంటనే విజిలెన్స్ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ తరపున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అరిసె మురళి, అరిగెల రాకేశ్, సుంకేటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పిఎం శ్రీ పాఠశాలల రాష్ట్ర స్థాయి పోటీలలో వేస్ట్ టు వెల్త్ క్రాఫ్ట్ ఈవెంట్

-ఈవెంట్ లో ఎన్. అక్షితకు కన్సోలేషన్ బహుమతి

ధర్మారం, నవంబర్ 05 : (ప్రజా కలం ప్రతినిధి) పిఎం శ్రీ పాఠశాలల రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లాకు చెందిన విద్యార్థిని అద్భుత ప్రతిభ కనబరిచి కన్సోలేషన్ బహుమతిని సాధించింది. మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యం లో నవంబర్ 4, 2026న నిర్వహించిన ఈ పోటీలలో 'క్రాఫ్ట్ - వేస్ట్ టు వెల్త్' (చేతి వృత్తులు/వ్యర్థాల నుంచి విలువైన వస్తువుల తయారీ) విభాగంలో "పిఎం శ్రీ సోషల్ వెల్ఫేర్ బాలికల స్కూల్, మల్లాపూర్ కు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎన్. అక్షిత ప్రతిభ చాటి కన్సోలేషన్ బహుమతిని గెలుచు కుంది. రాష్ట్ర స్థాయి అధికారులచే ప్రశంసా పత్రం అందుకున్నది. రాష్ట్ర స్థాయి లో ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తెచ్చిన విద్యార్థిని ఎన్. అక్షితను పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద, జిల్లా సెక్టోరల్ అధికారి డాక్టర్ పి. ఎం. షేక్, సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. భవి ష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.



ప్రజా కలం
శుక్రవారం, నవంబర్ 6, 2026

భారత్ లో అంత పేదరికం తగ్గిందా...

దశాబ్ద కాలంలో ఆర్థిక, ఆర్థికేతర అంశాల్లో పేదరికాన్ని తగ్గించడంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని ప్రపంచ బ్యాంక్ నివేదిక తెలిపింది.ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా పేదరికాన్ని తగ్గిస్తున్న దేశాల్లో భారత్ కూడా ఒకటని ఆ నివేదిక పేర్కొంది. 'భారత్‌లో పేదరికం, సమానత్వం' పేరుతో ప్రపంచ బ్యాంక్ ఈ నివేదిక విడుదల చేసింది.దారిద్ర్య రేఖకు దిగువన అంటే రోజుకు 4.2డాలర్ల (సుమారు రూ. 399) కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న జనాభా శాతం 2011 నుంచి 2023 మధ్య 57.7 శాతం నుంచి 16.1 శాతానికి తగ్గింది" అని నివేదికలో ప్రపంచబ్యాంక్ తెలిపింది.ఈ కాలంలో 49.6 కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారు. అదే సమయంలో తీవ్ర పేదరికంలో అంటే రోజుకు 3 డాలర్ల (సుమారు రూ. 285)కంటే తక్కువ ఆదాయంతో నివసిస్తున్న జనాభా 27.1 శాతం నుంచి 2.6 శాతానికి తగ్గింది" అని వెల్లడించింది.భారత్‌లో పేదరికం తగ్గడం కొనసాగుతుందని, అయితే ఈ తగ్గుదల వేగం కొంత నెమ్మదించవచ్చని అంచనావేస్తున్నట్టు ప్రపంచ బ్యాంకు పేర్కొంది.రోజుకు రూ. 399 ఆదాయాన్నిదారిద్ర్య రేఖగా గుర్తిస్తే 2026లో 14.2 శాతంగా ఉన్నపేదరికం రేటు 2028 నాటికి 12.1 శాతానికి తగ్గవచ్చని అంచనావేసింది."ఆర్థికేతర ప్రమాణాల ఆధారంగా పేదరికాన్ని అంచనావేయడానికి ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ (ఓపీహెచ్ఐ) రూపొందించిన మల్టిడైమన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపీఐ) ఆధారంగా అంచనా వేస్తారు. 2005-06లో పేదరికం రేటు 53.8 శాతంగా ఉండగా అది 2019-21 నాటికి 16.4 శాతానికి తగ్గింది. 2022-23లో ఈ రేటు 15.5 శాతంగా ఉందని ప్రపంచ బ్యాంకు బహుముఖ పేదరిక సూచీ తెలిపింది.భారత్‌లో పేదరికం తగ్గుతున్నప్పటికీ ఆర్థిక అసమానతలు పెరుగుతున్న సమస్య మాత్రం అలాగే ఉంది."నిజానికి ప్రజలెంత ఖర్చుచేస్తున్నారనేదాని ఆధారంగా అసమానతలను లెక్కిస్తే అవి చాలా తక్కువగా కనిపిస్తాయి. ఆదాయాలను పోల్చిచూస్తే అసమానత చాలా ఎక్కువగా ఉంటుంది" అని ఇండియాటుడే నిర్వహించిన కార్యక్రమంలో ఆర్థికవేత్త సంతోష్ మెహ్రోత్రా చెప్పారు."భారత్‌లో ప్రజల ఆదాయాలకు సంబంధించి అసలు సర్వేలే నిర్వహించడం లేదు. మన దేశంలో ఆర్థిక అసమానతలు చాలా తీవ్రమైన సమస్య. అది మరింత తీవ్రమైంది. మనం దీనిని నిర్లక్ష్యం చేయకూడదు'' అని ఆయన అన్నారు.ప్రపంచబ్యాంక్ నివేదికలోని అంశాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్వాగతించారు. నివేదిక గణాంకాల్లోని సానుకూల అంశాలను సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్‌లో ఆమె ప్రస్తావించారు."ప్రజల వినియోగం గణనీయంగా పెరగడం, ముఖ్యంగా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడం, ఆహార సబ్సిడీతో పాటు సామాజిక సంక్షేమ పథకాల విస్తరణ వంటివి పేదరికం తగ్గడానికి ప్రధాన కారణాలని ప్రపంచ బ్యాంకు గుర్తించింది" అని నిర్మలా సీతారామన్ అన్నారు."ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం అమలుచేస్తున్న విధానపరమైన ప్రయత్నాలు స్పష్టమైన ఫలితాలను ఇస్తున్నాయి. దీంతో అందరికీ అభివృద్ధి ఫలాలు అందించే సమ్మిళిత వృద్ధికి, ప్రజలకు మరిన్ని ఆర్థిక అవకాశాలు కల్పించడానికి బలమైన పునాది ఏర్పడుతోంది" అని ఆమె విశ్లేషించారు.పేదరికం తగ్గినప్పటికీ కొన్ని వర్గాల కుటుంబాల్లో ఇప్పుడది ఎక్కువగా కనిపిస్తోందని ప్రపంచ బ్యాంక్ నివేదిక తెలిపింది.విద్యాస్థాయి తక్కువగా ఉన్నవాళ్లు, ఆస్తులు తక్కువగా ఉన్నవాళ్లు, స్థిరమైన ఉపాధి పొందే అవకాశాలు పరిమితంగా ఉన్నవాళ్లు, కుటుంబపోషణ భారం ఎక్కువగా ఉన్నవాళ్ల కుటుంబాల్లో పేదరికం ఎక్కువగా ఉందని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది. కూలీల వేతనాల మధ్య అసమానతలు ఇప్పటికీ చాలా ఎక్కువగా ఉన్నాయని నివేదిక తెలిపింది. 2023లో అత్యధిక వేతనాలు పొందుతున్న పది శాతం కార్మికుల సగటు వేతనం, అతి తక్కువ వేతనాలు పొందుతున్న 10 శాతం కార్మికుల సగటు వేతనం కంటే దాదాపు 13 రెట్లు ఎక్కువగా ఉంది" అని నివేదిక పేర్కొంది."కొన్ని ప్రత్యేక భౌగోళిక ప్రాంతాల్లో పేదరికం ఎక్కువగా ఉందని కూడా నివేదిక పేర్కొంది.చాలా రాష్ట్రాల్లో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పటికీ దేశంలోని మొత్తం పేద జనాభాలో సుమారు 57 శాతం జనాభా ఉత్తర ప్రదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్ వరకు వరుసగా ఉన్న ప్రాంతాల్లోనే నివసిస్తోంది'' అని నివేదిక పేర్కొంది.2017 నుంచి 2023 మధ్యకాలంలో ఉద్యోగాలు, ఉపాధి పొందుతున్నవాళ్ల సంఖ్య సుమారు 13.4 కోట్లు పెరిగిందని కూడా నివేదిక పేర్కొంది. పని చేసే వయసులో ఉన్న జనాభా పెరుగుదలతో పోలిస్తే ఉపాధి పొందుతున్న వారి సంఖ్య దాదాపు రెట్టింపు పెరిగింది. ఈ ఉపాధి పెరుగుదలలో ఎక్కువ భాగం గ్రామీణప్రాంతాల్లో మహిళలు జీతం వచ్చే పనుల్లో చేరడం వల్లే సాధ్యమైంది. దీనివల్ల కుటుంబంలో సంపాదించే సభ్యుల సంఖ్య పెరిగింది.అయితే యువతలో నిరుద్యోగం పెరిగిన విషయాన్ని కూడా ప్రపంచ బ్యాంక్ ప్రత్యేకంగా ప్రస్తావించింది.2026-27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం నుంచి 2027-28 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం మధ్య యువతలో నిరుద్యోగ రేటు 14.6 శాతం నుంచి 15.9 శాతానికి పెరిగింది. ఈ ప్రభావం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువతులపై ఎక్కువగా వడిందని నివేదిక తెలిపింది.అంతేకాకుండా ద్రవ్యోల్బణాన్ని వరిగణనలోకి తీసుకున్నతర్వాత లెక్కించే వాస్తవ వేతనాల్లో పెద్దగా మార్పులేదని నివేదిక పేర్కొంది. అదే సమయంలో ఉపాధి పెరిగినప్పటికీ ఎక్కువ ఉత్పాదకత లేని పనుల్లోనే ఈ పెరుగుదల ప్రధానంగా కనిపించిందని తెలిపింది.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, నవంబర్ 5, (ప్రజాకలం) ప్రతినిధి..

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగది,భోజనశాల పరిశీలించి,విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి. విద్యార్థినులకు గణితంలో అందిస్తున్న బోధన,వారి అభ్యసన స్థాయిని పరిశీలించి పలు సూచనలు చేశారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అధికారుల తో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశాలను పరిశీలించారు.ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా నిరంతరం పర్యవేక్షించాలని,ఆక్రమణలు గుర్తించినట్లయితే వెంటనే స్పందించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పట్టణంలోని కృష్ణా మందిర్ రోడ్డు నం.2 లో ధనలక్ష్మి ట్రేడర్ వారు ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్,మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు,ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు.26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. న్యూ రైస్ బ్యాగ్ ను 1వేయి నాలుగు వందల ముప్పై రూపాయలు, స్టీమ్ రైస్ ను ఒక్క వేయి ఐదు వందల అరవై రూపాయలు,హెచ్.ఎం.టి. స్టీమ్ రకం బియ్యం బస్తా 1 వేయి ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లాలోని మంచిర్యాల, జైపూర్,బెల్లంపల్లి ప్రాంతాలలో ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, భీమారం, శక్తి పేట ప్రాంతాలలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మార్కెట్ ధరలతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కటే తక్కువ ధరకు నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యుత్, త్రాగునీరు, సాగునీటి వినియోగంలో పొదుపు పాటించాలని తెలిపారు. రైతులు తక్కువ నీటి అవసరం ఉన్న జొన్న, మొక్కజొన్న, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలలో నీటి వృధాను అరికట్టాలని, విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని, అవసరంలేని సమయంలో ఫ్యాన్లు, లైట్లు ఆపివేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 11 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించడం జరిగిందని, నేలను తేమ శాతం, పంటలపై ప్రభావం, లోటు వర్షపాతం అంశాలను ప్రామాణికంగా తీసుకొని శాస్త్రీయంగా అంచనా వేయడం జరిగిందని తెలిపారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.తాండూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ తో కలిసి సందర్శించి ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికారులతో సమీక్షించారు.ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించినట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆక్రమణదారులకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని, ప్రభుత్వ భూములను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ నాయబ్ తహసీల్దార్ కల్పన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఎంఐఎం

- నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ - టెన్త్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ చేసిన మజీద్ హుస్సేన్



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి నవంబర్ 05 (ప్రజాకలం):-పదో తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంఐఎం ఎల్లవేళలా అండగా ఉంటుందని నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ వెల్లడించారు. ఆధ్వర్యంలో సాలార్-ఎ-మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మెట్‌పల్లిలోని డిలక్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఎంఐఎం పార్టీ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు గైడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఈ ప్రాంతానికి,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంఐఎం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్, జగిత్యాల కౌన్సిలర్ మహమ్మద్ రాజీ ఉద్దీన్, నోమన్, మోహసిన్ తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి టౌన్ అధ్యక్షుడు అఖిల్ మొహియుద్దీన్ , టౌన్ సెక్రటరీ షకీల్, గఫూర్ చంద్, అలీం, హఫీజ్ ఇర్ఫాన్, షిబాజ్, ఆరిఫ్, షోయబ్, అమీర్, అబ్దుల్ రబ్, యాసిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన హోంగార్డులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేత



జగిత్యాల ప్రతినిధి నవంబర్ 5(ప్రజా కలం) పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ప్రభుత్వం మంజూరు చేసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెక్కులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో హోంగార్డులు నరసింహులు, వెంకయ్యలకు ఒక్కొక్కరికి రూ. 1.30 లక్షల చొప్పున మంజూరైన చెక్కులను ఎస్పీ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధి నిర్వహణలో వారు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా హోంగార్డుల సంక్షేమానికి పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం తరపున వారికి అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో అందేలా శాఖ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సైదులు పాల్గొన్నారు.

ధర్మారం ఎంపీపీఎస్ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం



ధర్మారం, నవంబర్ 05 : (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రం లో ఎంపీపీఎస్ పాఠశాల లో గురువారం రోజున పేరెంట్స్-టీచర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల విద్యా అభివృద్ధి, అభ్యసన పురోగతి, పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, అందుబాటు లో ఉన్న మౌలిక వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అంద జేశారు. సమావేశం లో తల్లిదండ్రులు మాట్లా డుతూ పాఠశాల లో అందిస్తున్న విద్యాబోధన, ఏకశిలా కార్యక్రమం, మధ్యాహ్న భోజనం తదితర సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా 4వ తరగతి విద్యార్థి పేరెంట్ అయిన సుంచు మల్లేశం మాట్లా డుతూ, పాఠశాల లో విద్యాబోధనతో పాటు ఏకశిలా కార్యక్రమం, మధ్యాహ్న భోజనం, ఇతర సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు అవసరమైన అదనపు మౌలిక వసతుల కల్పనపై కూడా సమావేశం లో చర్చించారు. ఇందు కోసం తల్లిదండ్రుల తో ఒక పేరెంట్ కమిటీని ఏర్పాటు చేసి, పాఠశాల అవసరాల ను గుర్తించి, అధిక నిధులు అవసరమయ్యే పనుల కోసం దాతలను సంప్రదించి వారి నహకారం తో అభి వృద్ధి వనులు చేవట్టాలని ప్రతిపాదించారు. సమయం తక్కువగా ఉండటంతో ఈ కమిటీని తదుపరి సమావేశం లో ఏర్పాటు చేసుకోవాలని నిర్ణ యించారు. ఈ ప్రతిపాదన కు తల్లిదండ్రులందరూ ఏకగ్రీవంగా తమ సమ్మతి తెలిపారు. ఈ సమావేశం ద్వారా పాఠశాల అభివృద్ధి లో తల్లిదండ్రుల భాగ స్వామ్యం, ఉ పాధ్యాయుల కృషి, సమాజ సహకారం ఎంత ముఖ్యమో మరో సారి స్పష్టమైంది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఏ. జ్యోతి, క్రిస్టా అంజలి, ఈ. శ్రీనివాస్, ఈ. సంగీత, శైలజ, స్వప్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చేసేది చిల్లర రాజకీయం.. మాట్లాడేది నీతులా..!

ఎంపీ వంశీ ప్రగతి వేగం చూసి గుండెల్లో రైళ్లు - పచ్చని ఐక్యతలో చిచ్చుపెడితే పాతరేస్తాం

విమర్శలు మానుకోకపోతే తగిన శాస్తి తప్పదు - అమ్ముడుపోయిన శక్తులకు పుట్టగతులుండవు

వంశీకృష్ణపై దాడి అంటే.. బహుజన ఆత్మగౌరవంపై దాడే



పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం వంశీకృష్ణపై రాజకీయ దురుద్దేశంతో కొందరు వ్యక్తులు చేస్తున్న నిరాధార ఆరోపణలను, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని నేతకాని మహార్ సేవా సంఘం,సమతా సైనిక్ దళ్ నాయకులు స్పష్టం చేశారు.జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం స్వామి నేతకాని,వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మడి కుమార్,సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం నగేష్,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు మౌల్కర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూఎంపీగా గెలిచిన నాటి నుంచి వంశీకృష్ణ నియోజకవర్గ ప్రగతికి విశేషంగా కృషి చేస్తున్నారని వారు తెలిపారు.మంచిర్యాలలో నేతకాని భవన నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి కోటి రూపాయల నిధులు కేటాయించారని గుర్తుచేశారు.గెజిట్‌లో నేతాని అని తప్పుగా ఉన్న పదాన్ని నేతకాని గా సవరించేందుకు రాష్ట్ర,కేంద్ర గెజిట్లలో ఆయన తీవ్ర కృషి చేస్తున్నారని వివరించారు.వారి తండ్రి రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సైతం నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు కోసం అసెంబ్లీలో పోరాడుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో బసంత్ నగర్ విమానాశ్రయం,రామగిరి ఖిల్లా అభివృద్ధి, ఆర్ఎఫ్సీఎల్ వంటి కీలక అంశాలపై ఎంపీ వంశీకృష్ణ కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని కొనియాడారు.బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాల్సిన కొందరు దళితులు,అగ్రకుల శక్తుల అడుగులకు మడుగులొత్తుతూ ఎంపీ వంశీకృష్ణపై సేగ్గం రాజేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితుల మధ్య చిచ్చుపెట్టేందుకు ఇలాంటి చౌకబార వ్యక్తులతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా కుట్రపూరిత విమర్శలు,సంస్కారహీనమైన భాషను మానుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు సోదరి తిరుపతి,ఉపాధ్యక్షులు కొత్తపల్లి గంగేష్,జాడి రాజేష్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గోమస శ్రీకాంత్,కోశాధికారి దుర్గం చరణ్ దాస్,సీనియర్ నాయకులు నల్లూరి కిష్టయ్య,నాయకురాళ్లు జాడి కల, సేగ్గం చంద్రమ్మ,గవ్వల అనితలతో పాటు పలు దళిత సంఘాల నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో షుగర్ పరీక్షలు

-షుగర్ వ్యాధికి తీసుకో వలసిన జాగ్రత్తలు, వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన




ధర్మారం, నవంబర్ 05 : (ప్రజాకలం (ప్రతినిధి) మండలంలోని కొత్తపల్లే గ్రామం లో గురువారం రోజున ఉదయం 07:00 గంటలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం లయన్ అధ్యక్షులు చింతపండు నర్సింగం ఆధ్వర్యం లో మారుమూల గ్రామమైన కొత్తపల్లె లో డయాబెటిక్ షుగర్ వ్యాధికి తీసుకో వాల్సిన జాగ్రత్తలు, వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి దాదాపు120 మందికి లయన్ డాక్టర్ కుమార్ ఆధ్వర్యం లో బ్లడ్ టెస్ట్ లు చేయగా 15 మందికి వ్యాధి నిర్ధారణ చేయడం జరిగింది. షుగర్ వ్యాధికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమం లో జెడ్ సి తలమక్కి రవీందర్ శెట్టి, క్లబ్బు ప్రధాన కార్యదర్శి కట్ట రమేష్, కోశాధికారి కడారి కుమార్, లయన్ అక్కెనపల్లి చంద్రయ్య, గ్రామ సర్పంచ్ రాజా నాయక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శానబండ గ్రామంలో నూతన రేషన్ షాప్ సబ్ సెంటర్ ప్రారంభం

ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గాదం భాస్కర్, తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్

ఎండపల్లి, నవంబర్ 05 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని శానబండ గ్రామం లో నూతన రేషన్ షాప్ సబ్ సెంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గాధాం భాస్కర్, మండల తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ ఆర్ఐ అన్వేష్ ఉప సర్పంచ్ కడారీ రజిత, వార్డు సభ్యులు పాక నత్తయ్య, సత్యనారాయణ, గాధం శంకరయ్య, వాళ్ళ రాంరెడ్డి, బోధాసు రవి, సృజన్, సంతోష, గ్రామపంచాయతీ కార్యదర్శి మారుతి, మల్లేష్, బండి చంద్రయ్య, పాక శ్రీనివాస్, గాధం రాజు, తిరుపతి, బీమన్న, చుక్కరెడ్డి, కనకయ్య, రాజయ్య, మహిళా సభ్యులు పాక విజయ, లత, సరిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సంక్షేమ యాత్ర

- సైకిల్ బృందాన్ని సత్కరించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) తెలంగాణ ఆత్మగౌరవం,రైతుల సంక్షేమం మరియు ప్రజా ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు చేపట్టిన 400 కిలోమీటర్ల సైకిల్ యాత్ర విజయవంతంగా ముగిసింది. యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని పెద్దపల్లికి చేరుకున్న బీఆర్ఎస్ బృందానికి మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరి మనోహర్ రెడ్డి తన స్వగృహంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా యాత్రకు నేతృత్వం వహించిన ఉప్పు రాజ్ కుమార్ బృంద సభ్యులు కాశీపాక వాసు,సురేష్,లక్ష్మణ్‌లను దాసరి మనోహర్ రెడ్డి పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.యువ నాయకులు దాసరి ప్రశాంత్ రెడ్డి సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని బృంద సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలనే సంకల్పం,అన్నదాతల పట్ల ఉన్న చిత్తశుద్ధి,ఉద్యమ స్ఫూర్తికి ఈ 400 కిలోమీటర్ల సైకిల్ యాత్ర నిదర్శనమని కొనియాడారు.భవిష్యత్తులో కూడా రైతులు,ప్రజల పక్షాన నిలబడి ఇదే పోరాట పటిమతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్,కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు గుణపతి, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కొయ్యడ సతీష్ గౌడ్,నాయకులు సురేష్,పూదరి చంద్రశేఖర్,పెంచాల శ్రీధర్,ముత్యాల రాజయ్య,గుర్రాల శ్రీను,గోపి,శ్రీనివాస్, నాగరాజు,మధు తదితర పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశం

- నవంబర్ 10న జాబ్ మేళా కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్‌లో 64 పోస్టుల భర్తీకి

- జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 10న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం మొదటి అంతస్తు,గది నంబర్ 233లోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ మేళా ద్వారా మొత్తం 64 పోస్టులను భర్తీ చేయనున్నారని,వీటిలో 60 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులు,4 ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా డిప్లొమా అర్హత,ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులకు బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్హత ఉండాలని,మహిళలు మరియు పురుషులు ఇద్దరూ ఈ ఉద్యోగాలకు అర్హులని స్పష్టం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10వేల నుంచి రూ.18వేల వరకు వేతనంతో పాటు టీఏ,డీఏ,ప్రోత్సాహకాలు అందిస్తామని, ఉద్యోగం చేసే ప్రదేశం పెద్దపల్లి జిల్లా పరిధిలోనే ఉంటుందని వెల్లడించారు.అర్హత,ఆసక్తి కలిగిన అభ్యర్థులు నవంబర్ 10న ఉదయం11 గంటలకు తమ తాజా బయోడేటా పత్రాలు,విద్యార్హతల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ప్రతులు,ఆధార్ కార్డు జిరాక్స్,అనుభవ ధ్రువీకరణ పత్రాలతో హాజరై పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ఇతర వివరాల కోసం 8985336947, 8121262441 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి సూచించారు.



అంతర్జాతీయ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ లో సత్తా చాటిన ఎస్ఆర్ యూనివర్సిటీ

- క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్ తొలిసారిగా 701-710 ర్యాంక్

- భారతదేశంలో 104వ స్థానం , స్టేట్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో 19వ స్థానం



హనుమకొండ నవంబర్ 5 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ లోని ఎస్ఆర్ యూనివర్సిటీ మూడు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్ లో విశేష గుర్తింపు సాధించి తన సత్తాను చాటుకుంది అని ఎస్ ఆర్ యూనివర్సిటీ ఛాన్స్ లర్ వరదా రెడ్డి తెలిపారు. హనుమకొండలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరదా రెడ్డి మాట్లాడుతూ ..క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2027, టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ద వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్ 2027,గ్రీన్ మెట్రిక్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026 లో స్థానం సంపాదించడం విశ్వవిద్యాలయ నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు.క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్ 2027 లో ఎస్సార్ యూనివర్సిటీ తొలిసారిగా ప్రవేశించి ఆసియా స్థాయిలో 701–710 ర్యాంక్ బ్యాండ్లో స్థానం సంపాదించడం విశేషమన్నారు. భారతదేశంలోని స్టేట్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో 19వ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. తొలి ప్రయత్నంలోనే ప్రతిష్ఠాత్మక క్యూఎస్ ర్యాంకింగ్స్ లో చోటు సంపాదించడంతో పాటు తన తొలి ప్రయత్నంలోనే ఈ విశ్వవిద్యాలయం ఆసియా వ్యాప్తంగా ర్యాంక్ పొందిన 58.9 శాతం సంస్థలను అధిగమించి అంతర్జాతీయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు.ఈ విజయాలపై యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులను ఈ నందర్భంగా ఛాన్సలర్ అభినందించారు. నాణ్యమైన విద్య, పరిశోధన,విద్యార్థుల ఉద్యోగ అవకాశాలు,ఆవిష్కరణలు,సుస్థిర అభివృద్ధి వంటి అంశాల్లో యూనివర్సిటీ నిరంతరం చేస్తున్న కృషికి ఈ అంతర్జాతీయ గుర్తింపులు ప్రతిఫలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ దీపక్,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పివి. రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ఎయిడ్స్ నియంత్రణలో జిల్లాకు ప్రథమ స్థానం జాతీయ అవార్డు

- వైద్యారోగ్య శాఖ అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష

పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను 50 శాతం నుంచి 70 శాతానికి పెంచడమే ప్రధాన లక్ష్యంగా వైద్యాధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల పెంపుపై వైద్యారోగ్య శాఖ అధికారులతో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నెలకు కనీసం 300 ప్రసవాలు,గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 200 ప్రసవాలు జరిగేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గర్భిణులను నిరంతరం పర్యవేక్షిస్తూ, సర్కారు దవాఖానల్లో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సౌకర్యాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు.సకాలంలో వైద్య పరీక్షలు,చికిత్సలు అందించి ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై విశ్వాసాన్ని మరింత పెంచాలని సూచించారు.



జాతీయ స్థాయిలో పెద్దపల్లికి అగ్రస్థానం

జాతీయ స్థాయిలో నిర్వహించిన ఎయిడ్స్ సురక్షిత కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానం సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లాకు దక్కిన ప్రతిష్టాత్మక అవార్డును ప్రదర్శిస్తూ,వైద్య సిబ్బంది కృషిని తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజా వైద్య సేవలందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వై.పవిత్ర,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,గోదావరిఖని జీజీహెచ్ సూపరింటెండెంట్ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు

- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనాథ్

- పెద్దపల్లిలో సూపర్ మార్కెట్లపై ఆకస్మిక తనిఖీలు - శ్రీ సాయి సూపర్ మార్కెట్‌పై కేసు నమోదు



పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)


ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే బియ్యం విక్రయించాలని,నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు అమ్ముతూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేసే వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె.శ్రీనాథ్ స్పష్టం చేశారు.పట్టణంలోని కూనారం రోడ్డులో గల శ్రీ సాయి సూపర్ మార్కెట్,ఏజీ మార్ట్ లలో గురువారం పౌరసరఫరాలు,లీగల్ మెట్రాలజీ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా,శ్రీ సాయి సూపర్ మార్కెట్‌లో ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధిక రేట్లకు బియ్యం అమ్ముతున్నట్లు గుర్తించి నదరు యాజమాన్యంపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనాథ్ మాట్లాడుతూ తెలంగాణ పౌరసరఫరాల శాఖ మార్గదర్శకాల ప్రకారం 26 కిలోల బ్యాగ్ ప్యాక్‌పై కిలో చొప్పున బీపీటీ లేదా కేఎన్ఎం రకానికి రూ.66, ఆర్ఎన్ఆర్ లేదా తెలంగాణ సోనా రకానికి రూ.74,అలాగే హెచ్ఎంటీ లేదా జేఎస్ఆర్ రకానికి రూ.79 మాత్రమే తీసుకోవాలని,ఈ పరిమితి దాటి విక్రయించినా లేక కృత్రిమ కొరత సృష్టించినా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ప్రతి సూపర్ మార్కెట్,కిరాణా విక్రయ కేంద్రం వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధరల వివరాలను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీల రూపంలో తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించడంతో పాటు, వినియోగదారులు సైతం కొనుగోలు సమయంలో ఈ ధరల పట్టికను పరిశీలించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలలో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి రఘువీర్ సింగ్,డీటీ పోచయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

- ఐకేపీ,సింగిల్ విండో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని,అన్నదాతల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు.గురువారం సుల్తానాబాద్ మండల పరిధిలోని నారాయణరావుపల్లి,గొల్లపల్లి, సాంబయ్యపల్లి,దుబ్బపల్లి, ఐతరాజుపల్లి గ్రామాల్లో ఐకేపీ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా,దళారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని పిలుపునిచ్చారు. అధికారులు,



కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తూకాల్లో పారదర్శకత పాటించాలని, ధాన్యం దిగుమతి,రవాణా ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదును వీలైనంత త్వరగా రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్లు,సొసైటీ డైరెక్టర్లు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు,ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

పాగుంట వెంకన్న జాతరకు ముస్తాబు!



గద్వాల ప్రతినిధి, నవంబర్ 5 (ప్రజా కలం):

నడిగడ్డ భక్తుల ఇలవేల్పుగా ప్రసిద్ధిగాంచిన కేటీ దొడ్డి మండలం పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబవుతోంది. ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి పురేందర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, సాయంత్రం 7 గంటలకు ప్రభోత్సవం, 10వ తేదీ సాయంత్రం రథోత్సవం, 11వ తేదీన స్వామివారి వల్లకిసేవ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను గురువారం పరిశీలించిన అధికారులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ ఉత్సవాలకు తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది.భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరారు.

త్వరలో నూతన ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం

-పెద్దపల్లి మార్కెట్ ఆవరణలో సదుపాయాలు సిద్ధం

-బాలబాలికలకు బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్‌లో ప్రత్యేక శిక్షణ


-జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి ఎ.సురేష్

పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) స్థానిక క్రీడాకారులకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పించేందుకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టును త్వరలో ప్రారంభించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ.సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కోర్టును వినియోగించుకునే క్రీడాకారులు తప్పనిసరిగా రూ.1వెయ్యి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని,ప్రతి నెలా రూ.1వెయ్యి రుసుము చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిపుణులైన కోచ్‌ల ద్వారా బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్‌లో ప్రత్యేక శిక్షణ పొందే బాలబాలికలకు నెలకు రూ.800 శిక్షణ రుసుముగా నిర్ణయించామని,గంటల ప్రాతిపదికన ఆడేవారు ఒక గంటకు రూ.300 చెల్లించవచ్చని వెల్లడించారు. ఈ ఇండోర్ కోర్టు ప్రతిరోజూ ఉదయం 5:30 నుంచి 9:30 గంటల వరకు,సాయంత్రం 5 నుంచి 9:30 గంటల వరకు అందుబాటులో ఉంటుందని,కోర్టులోకి వచ్చేవారు తప్పనిసరిగా బ్యాడ్మింటన్ షూస్ మాత్రమే ధరించాలని స్పష్టం చేశారు.ఆసక్తి గల క్రీడాకారులు మొదటి అంతస్తులోని రూమ్ నంబర్ 232 గల జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో స్వయంగా గానీ,ఫోన్ ద్వారా గానీ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఇతర వివరాలకు 9963960063 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.



గంజాయి విక్రేతకు మూడేళ్ల జైలు

రూ.10 వేల జరిమానా విధించిన కోర్టు



పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న నిందితుడికి పెద్దపల్లి జిల్లా న్యాయస్థానం మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెల్లడించింది.రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి పట్టణం తిలక్‌నగర్‌కు చెందిన ముత్తునూరి ప్రభాకర్ అలియాస్ నగేష్ (19) 2021లో స్థానిక ఎల్లమ్మ ఆలయం సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అప్పటి ఎస్సై కే. రాజేష్ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేసి,అతని వద్ద లభించిన రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.అనంతరం సమగ్ర దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయగా,విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల ఈ కఠిన శిక్షను ఖరారు చేశారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకన రవి సమర్థవంతమైన వాదనలు వినిపించగా, పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి,ఏసీపీ జి. కృష్ణల పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ కే.ప్రవీణ్ కుమార్,కోర్టు కానిస్టేబుల్ గడ్డం మల్లేష్, సీఎంఎస్ హెచ్‌సీ పి.కోటేశ్వరరావులు విచారణ ప్రక్రియలో కీలక పాత్ర పోషించడంతో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రాసిక్యూషన్,పోలీస్ బృందాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా అభినందించారు.

24 గంటల్లోనే చైన్ స్నాచింగ్ కేసు ఛేదన

ముగ్గురు నిందితుల అరెస్ట్

పోలీసు సిబ్బందికి ఎస్పీ అశోక్‌కుమార్ అభినందనలు

జగిత్యాల ప్రతినిధి నవంబర్ 5(ప్రజా కలం)


కొడిమ్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలో మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారైన ముగ్గురు నిందితులను పోలీసులు 24 గంటల్లోనే గుర్తించి అరెస్ట్ చేశారు. కేసును వేగంగా ఛేదించి నిందితులను



రిమాండ్‌కు తరలించడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఐపీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మల్యాల సీఐ రాజ్‌కుమార్, కొడిమ్యాల ఎస్ఐ నరేష్, ఐడీ పార్టీ కానిస్టేబుళ్లు రాజేందర్, అంజనేయులు, విక్రాంత్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు. నేరం జరిగిన వెంటనే స్పందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం, క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించడం, పోలీసు బృందాల మధ్య సమన్వయంతో పనిచేయడం వల్లే 24 గంటల్లో కేసును ఛేదించడం సాధ్యమైందని ఎస్పీ తెలిపారు. మహిళలపై జరిగే నేరాలు, చైన్ స్నాచింగ్ వంటి ఆస్తి సంబంధిత నేరాల విషయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరం జరిగిన వెంటనే నిందితులను పట్టుకోవడం ద్వారా బాధితుల్లో పోలీసులపై నమ్మకం పెరుగుతుందని, నేరస్థుల్లో చట్టంపై భయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.విధి నిర్వహణలో వేగం, సమయస్ఫూర్తి, అంకితభావం, సమన్వయంతో పనిచేసిన సిబ్బందిని ప్రోత్సహించడం ద్వారా ఇతర పోలీసుల్లోనూ మరింత ఉత్సాహం పెరుగుతుందని ఎస్పీ అన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు ఇదే స్ఫూర్తితో పని చేయాలన్నారు

లలిత కళా సమితి దీక్షకు లింగారెడ్డి మద్దతు

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి నవంబర్ 05 (ప్రజాకలం):-లలిత కళా సమితి స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు



కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరెడ్డి లింగారెడ్డి మద్దతు తెలిపారు. మెట్‌పల్లి 12వ వార్డు పరిధిలోని లలిత కళా సమితికి సముద్రాన్ని ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో కొందరు మహిళా మండలి సభ్యులు సుమారు రెండు గుంటల స్థలాన్ని ఆక్రమించి ప్రహరీ నిర్మాణం చేపట్టారని సంస్థ ప్రతినిధులు ఆరోపించారు. అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని లింగారెడ్డి విమర్శించారు. నియోజకవర్గ స్థాయి నాయకుల ఒత్తిళ్లకు మున్సిపల్ అధికారులు తలొగ్గి ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆరోపించారు. మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్, చైర్మన్ స్పందించి అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి లలిత కళా సమితి స్థలాన్ని పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చింతకుంట మాజీ సర్పంచ్ చెదలు సత్యనారాయణ, వెంకట్రావుపేట విశ్రాంత కార్యదర్శి కుందేళ్ల మురళి, ఎంపీడీవో సుభాశ్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమిత భూముల రిజిస్ట్రేషన్‌పై నివేదిక ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- వీవో భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని స్పష్టీకరణ




పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఆక్రమిత భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో గురువారం భూముల రిజిస్ట్రేషన్, వీబీజీ రామ్‌జీ పథకం కింద మంజూరైన గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాల పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, అధికారులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టేందుకు చట్టపరమైన అంశాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు,క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి నివేదిక అందించాలన్నారు.ప్రభుత్వ ప్రయోజనాలు కాపాడుతూనే,అర్హులైన ప్రజలకు మేలు జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రతిపాదనలు రూపొందించాలని స్పష్టం చేశారు.అనంతరం వీబీజీ రామ్‌జీ పథకం పనులపై సమీక్షిస్తూ,మంజూరైన అన్ని వీవో భవనాల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.సామగ్రి కొనుగోలు,నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని,పూర్తయిన భవనాలను వెంటనే సంబంధిత సంఘాలకు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీఆర్‌డీవో కాళిందిని,డీసీవో శ్రీమాల,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ తదితరులు పాల్గొన్నారు.

ఐజేయూ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం..



మల్లాపూర్, నవంబర్ 05 (ప్రజాకలం ప్రతినిధి): మల్లాపూర్ మండల నూతన ఐజేయూ కార్యవర్గ సభ్యులను కుస్తాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామంలోని శివాలయం వద్ద కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ సరికెల మహిపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐజేయూ మండల అధ్యక్షుడు సభావత్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బద్దం రాంచందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు ర్యాగల్ల వెంకటేశ్వర్, కార్యవర్గ సభ్యుడు నిమిషకవి రాజేష్, సభ్యుడు సింగిరెడ్డి జీవన్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు చలిగంటి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి నర్సయ్య, కార్యదర్శి రాజేశ్వర్, కోశాధికారి ప్రసాద్, మండల కార్యవర్గ సభ్యుడు రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే దాసరి పరామర్శ



పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కాల్వ శ్రీరాంపూర్,మల్యాల గ్రామాల్లో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన సాంబ రావు కుటుంబాన్ని,మల్యాల గ్రామానికి చెందిన రామచంద్ర రెడ్డి,ఉల్లి రాజయ్య గౌడ్ కుటుంబాలను ఆయన స్వయంగా కలిసి వారి యోగక్షేమాలు,కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబాలకు మనోధైర్యం చెబుతూ,పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్,మల్యాల సర్పంచ్ సదాశివ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజు,నాయకులు రవి,విష్ణు,శ్రీనివాస్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ చైర్ పర్సన్ మాధవి దంపతులకు ఘన సన్మానం..

సన్మానించిన దొడ్డా శ్రీనివాసరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ)..

తల్లాడ నవంబర్ 5 ప్రజా కలం న్యూస్ తిరువూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం



సాధించిన నూతన మున్సిపాలిటీ చైర్ పర్సన్ పసుపులేటి మాధవి దంపతులను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామానికి చెందిన నాయకులు సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ఆమెకు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కెవి) శుభాకాంక్షలు తెలిపి ఆ దంపతులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం కృష్ణయ్య, గుమ్మా నరేష్ , దారా కృష్ణ తదితరులు ఉన్నారు.

ఓటు హక్కు ప్రాముఖ్యత పై అవగాహన పెంపొందించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించాలి
నవంబర్ 2 నుంచి 18 వరకు మూడు స్థాయిల్లో పోటీల నిర్వహణ - భారత ఎన్నికల సంఘం



జగిత్యాల ప్రతినిధి నవంబర్ 5(ప్రజా కలం): భారత ఎన్నికల సంఘం యువతలో ఎన్నికల అవగాహనను పెంపొందించేందుకు చేపట్టిన కొత్త కార్యక్రమాల్లో భాగంగా, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గురువారం అన్ని జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువతలో ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల (ఎన్నికల అక్షరాస్యత క్లబ్‌లు) ద్వారా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ పోటీలను మూడు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశలో నవంబర్ 2 నుంచి 7వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలల స్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. అనంతరం నవంబర్ 10 నుంచి 13వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, నవంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు.విద్యార్థుల్లో ఎన్నికల వ్యవస్థపై అవగాహన పెంపొందించడం, ప్రజాస్వామ్య ప్రక్రియలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, బాధ్యతాయుతమైన ఓటర్లుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.విద్యార్థులు వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థపై తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. యువతలో ఎన్నికల అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని, ఎన్నికల ప్రక్రియలో చైతన్యవంతమైన యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ గైడ్లు

విద్యాభివృద్ధికి మజ్లిస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది - నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, నవంబర్ 5(ప్రజా కలం): పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మజ్లిస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం కోరుట్ల పట్టణంలోని గడిగుడ్డు ఏజేఎం ఫంక్షన్ హాల్‌లో పదో తరగతి విద్యార్థులకు సాలార్-ఎ-మిల్లత్, మాజీ ఎంపీ దివంగత నుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ పేరుతో రూపొందించిన ఆల్ ఇన్ వన్ 2026 గైడ్లను ఉచితంగా పంపిణీ చేశారు.



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ విద్యార్థులకు గైడ్లను అందజేశారు. 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడనే ఉద్దేశంతో మజ్లిస్ పార్టీ గత 26 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ గైడ్లను అందజేస్తోందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమైనవని, మంచి ఫలితాలు సాధించేందుకు సాలార్-ఎ-మిల్లత్ గైడ్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ముస్లింల విద్యాభివృద్ధితో పాటు ఉర్దూ భాష పరిరక్షణ, ఉర్దూ మీడియం పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ఎంఐఎం కృషి చేస్తోందన్నారు. పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ, శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

షాదీఖానా నిర్మాణంపై అసంతృప్తి

కోరుట్లలో ముస్లింల కోసం నిర్మిస్తున్న షాదీఖానా పనులు పూర్తికాకపోవడంపై మాజిద్ హుస్సేన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. షాదీఖానా నిర్మాణంపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తగిన శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ముస్లింలు గుర్తుకు వస్తారని, ఎన్నికల అనంతరం వారి సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కోరుట్లలో నిర్మాణంలో ఉన్న షాదీఖానాకు అవసరమైన నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

అలాగే కోరుట్లలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడం, సమయానికి వైద్య సేవలు అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. షాదీఖానా నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై ఎమ్మెల్యే సంజయ్, జువ్వాడి నర్సింగరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమస్యలను పరిష్కరించాలని కోరారు. పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలు కొనుగోలు చేయడంలో ఆర్థిక ఇబ్బందులు ఉంటే స్థానిక ఎంఐఎం నాయకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన విద్యా సహాయాన్ని పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లి అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కులమతాలకు అతీతంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, లియాఖాత్ అలీ మొహసిన్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ వాజిద్, ముజాహిద్, అబ్దుల్ రహీం, హఫీజ్ ఖురేషి, కలీం, సల్మాన్, హాజీ, ఇసాక్, సమీర్, హమీద్, నాహిద్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆలయం సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అప్పటి ఎస్సై కే. రాజేష్ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేసి,అతని వద్ద లభించిన రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.అనంతరం సమగ్ర దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయగా,విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల ఈ కఠిన శిక్షను ఖరారు చేశారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకన రవి సమర్థవంతమైన వాదనలు వినిపించగా, పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి,ఏసీపీ జి. కృష్ణల పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ కే.ప్రవీణ్ కుమార్,కోర్టు కానిస్టేబుల్ గడ్డం మల్లేష్, సీఎంఎస్ హెచ్‌సీ పి.కోటేశ్వరరావులు విచారణ ప్రక్రియలో కీలక పాత్ర పోషించడంతో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రాసిక్యూషన్,పోలీస్ బృందాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా అభినందించారు.

5వ తెలంగాణ పోలీసు గేమ్స్

3 స్వర్ణాలు.. - రజత పతకంతో దూసుకెళ్లిన టిజిఎస్పి జోన్-1
- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఐజీ చంద్రశేఖర్ రెడ్డి



హనుమకొండ నవంబర్ 5 ప్రజా కలం ప్రతినిధి

5వ తెలంగాణ రాష్ట్ర పోలీసు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో టిజిఎస్పి జోన్-1 క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారు.ఈ క్రీడా పోటీల్లో జోన్-1 జట్టు మొత్తం మూడు బంగారు (స్వర్ణ) పతకాలను, ఒక వెండి (రజత) పతకాన్ని కైవసం చేసుకుని ఘన విజయం సాధించింది. హ్యాండ్ బాల్,ఖో-ఖో, మరియు సెపక్ తక్రా విభాగాలలో జోన్-1 క్రీడాకారులు అసాధారణ ప్రతిభను చూపిస్తూ స్వర్ణ పతకాలను సొంతం చేసుకున్నారు.అలాగే, హోరాహోరీగా సాగిన బాస్కెట్‌బాల్ పోటీల్లో రజత పతకాన్ని గెలుచుకున్నారు.విజేతలకు ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు విధులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటడం అభినందనీయమని, ఇదే పట్టుదలతో మున్ముందు మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, డీసీపీలు రాజా మహేంద్ర నాయక్,అంకిత్ కుమార్ , కవిత, మరియు 4వ బెటాలియన్ కమాండెంట్ ఎన్.వి.ఎన్. శ్రీనివాసరావు,అడిషనల్ కమాండెంట్ వంశీ మోహన్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం,వీరన్న,ఆర్ఐ కార్తీక్ తదితర ఉన్నతాధికారులు పాల్గొని విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.జోన్-1 క్రీడాకారుల విజయం పట్ల బెటాలియన్ సిబ్బంది, పోలీసు అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

మల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు



మల్లాపూర్, నవంబర్ 05 (ప్రజాకలం): మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణ, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరుపై మండల వైద్యాధికారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై వైద్యాధికారితో చర్చించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లాల జలపతి,వైద్య అధికారిని వాహిని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల సోమయ్య, సర్పంచులు వెంకట్ రెడ్డి, లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, శ్రీనివాస్, నందు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పేకాట కేంద్రాలపై పోలీసుల నిఘా.. కఠిన చర్యలు

- మెట్పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్

మెట్‌పల్లి:(కోరుట్ల ప్రతినిధి నవంబర్ 5(ప్రజాకలం) దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో పేకాట కేంద్రాల నిర్వహణపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పేకాట ఆడినా, నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి ఎస్సై కిరణ్ కుమార్ హెచ్చరించారు. పేకాట కేంద్రాల నిర్వహణకు ఎవరూ సహకరించవద్దని, ఎక్కడైనా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పేకాట వ్యసనంతో కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దన్నారు. పేకాట వ్యసనానికి అలవాటుపడి ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని ఎస్సై కిరణ్‌కుమార్ సూచించారు. పేకాట ద్వారా ఈజీ మనీ సంపాదించవచ్చనే ఆలోచనతో యువత, ప్రజలు తమ మంచి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పేకాట ఆడే వారిపైనే కాకుండా పేకాట కేంద్రాలను నిర్వహించే వారిపైనా పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పేకాట ఆడినా, నిర్వహించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసే పేకాటకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. పండగ పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ యువతకు సూచించారు.



రజక సంఘ భవన నిర్మాణానికి సహకరించండి!

-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు నల్లబెల్లి రజక సంఘం ప్రతినిధుల వినతి



నవంబర్ 05 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్ / వర్ధన్నపేట) వర్ధన్నపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి గ్రామంలో రజక సంఘ భవన నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని కోరుతూ రజక సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కోరారు. ఈ మేరకు హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నల్లబెల్లి కాంటెస్ట్ సర్పంచ్ బిర్రు మౌనిక రాజు గ్రామ రజక సంఘానికి సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సంఘ సభ్యులకు ఉపయోగపడేలా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు, గ్రామంలోని ఎల్లమ్మ గుడి అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.రజక సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సానుకూలంగా స్పందిస్తూ, సంఘ ప్రతినిధుల వినతిని పరిశీలించి సమస్య పరిష్కారానికి తగిన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దమనిషి ఆరెల్లి యాకయ్య, చాగంటి కుమారస్వామి, ఆరెల్లి వీరస్వామి, కాంబోజు యాకయ్య, ఆరెల్లి యాదగిరి, ఆరెల్లి కొమురయ్య, కాంబోజు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

సోటా లక్ష్మమ్మ మృతికి సీపీఎం నాయకుల నివాళులు

నడింపల్లిలో అంత్యక్రియలకు హాజరై పూలమాల వేసి నివాళులర్పించిన పార్టీ నాయకులు

నాగర్‌కర్నూల్ నవంబర్ 05 (ప్రజా కలం) : సీపీఎం పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ సోటా మల్లేష్ మాతృమూర్తి సోటా లక్ష్మమ్మ స్వర్గస్తులయ్యారు. బుధవారం అచ్చంపేట మండలం నడింవల్లిలో గ్రామంలోని ఆమె భౌతికకాయానికి సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దేశా నాయక్, జిల్లా నాయకులు, సి.ఆంజనేయులు నరసింహ ఐద్వా అధ్యక్షకార్యదర్శులు కందికొండ గీత బల్మూర్ మండల కార్యదర్శి శంకర్ పుంగూరు మండల కార్యదర్శి బాలస్వామి తెల్కపల్లి మండల కార్యదర్శి నందిపేట భాస్కర్ పార్టీ ఉప్పునుంతల మండల కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొని లక్ష్మమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.



వాల్మీకి మహర్షి ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

- బాసు శ్యామల హనుమంతు నాయుడు



గద్వాల ప్రతినిధి (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న బాసు శ్యామల హనుమంతు నాయుడుకు వాల్మీకి నాయకులు, గ్రామస్తులు బాణసంచా కాల్చుతూ, డోలు మేళాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వాల్మీకి నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆయన పట్ల ప్రజలకు ఉన్న గౌరవానికి, ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలనే సంకల్పానికి నిదర్శనమని అన్నారు. ఆదికవి మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన రచించిన రామాయణంమానవాళికి గొప్ప మార్గదర్శకమని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి బోధించిన ధర్మం, సత్యం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవం, సమాన అవకాశాలు, ఆత్మగౌరవంతో జీవించే హక్కు కల్పించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వాల్మీకి మహర్షి జీవితం, ఆయన రచించిన రామాయణం భావితరాలకు నిరంతరం స్ఫూర్తినివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాగుంట వెంకన్న జాతరకు పోస్టర్ల ఆవిష్కరణ!

గద్వాల ప్రతినిధి, నవంబర్ 5 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో ఈ నెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు



నిర్వహించనున్న పాగుంట శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర పోస్టర్లను బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు హను మంతు నాయుడు గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతర విశిష్టతను, స్వామివారి పట్ల భక్తులకు ఉన్న విశ్వాసాన్ని ప్రస్తావిస్తూ, జాతరను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ఈ జాతరలో భక్తులందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి. రాఘవేంద్ర రెడ్డి, ప్రతాప్, చక్రిధర్ రెడ్డి, తిమ్మప్ప గౌడ్, వెంకటేష్ నాయుడు, నక్క రవి, వెంకటేష్ యాదవ్, తిరుమలేష్, గోవిందు, సుభాష్ రంగారెడ్డి, వినయ్, ముని మౌర్య, వీరేష్, ప్రహ్లాద్, స్వామి, తిమ్మప్ప, శ్రీనివాసులు, నరసింహులు, ఆంజనేయులు, రవి, పరశు రాముడు, రంగస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాలే లక్ష్యంగా తల్లిదండ్రుల సమావేశం



గద్వాల ప్రతినిధి, నవంబర్ 5 (ప్రజా కలం): మల్దకల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమ ఇన్‌చార్జి పద్మమ్మ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ విద్యా ప్రగతిని తల్లిదండ్రుల సమక్షంలో వివరించారు. ఎస్ఏ–1 పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థుల జీవితంలో ఈ విద్యా సంవత్సరం ఎంతో కీలకమని, వార్షిక పరీక్షలకు సుమారు 140 రోజుల సమయం మాత్రమే ఉన్నందున ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ, పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు పూర్తిచేసి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద పిల్లలకు చదువుకునేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ, ఏపీఎం భీంసేన్, రాజేశ్వర్ రెడ్డి, జాకీర్, శుభ, వరలక్ష్మి, రమణమ్మ, ప్రదీప్, నాగేశ్వరరావు, మానెమ్మ, లోకేశ్వరి, సుజాత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రేమ వివాహం చేసుకున్నారనే కోపంతో కూతురు, అల్లుడిపై హత్యాయత్నం

కత్తి, గొడ్డలితో దాడికి ప్రయత్నించిన ఇద్దరు నిందితులు రిమాండ్

మరిపెడ ఎస్ హెచ్ ఓ గంద్రతి సతీష్

మరిపెడ, నవంబర్ 5 ప్రజా కలం న్యూస్ ప్రేమ వివాహం చేసుకున్నారనే కక్షతో



కూతురు, అల్లుడిపై కత్తి, గొడ్డలితో హత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో ఇద్దరు నిందితులను మరిపెడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన కొమ్ము అనిల్ (22), తండ్రి ఉప్పలయ్య, యాదవ సామాజిక వర్గానికి చెందిన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అలాగే కొమ్ము ఉప్పలయ్య (52), తండ్రి ఐలయ్య, యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యవసాయదారుడు. వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్న కూతురు, అల్లుడిపై కక్ష పెంచుకుని కత్తి, గొడ్డలితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన మరిపెడ పోలీసులు, నిందితులైన కొమ్ము అనిల్, కొమ్ము ఉప్పలయ్యలను అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈరోజు ఇద్దరినీ రిమాండ్‌కు తరలించి జైలుకు పంపినట్లు మరిపెడ ఎస్‌హెచ్‌ఓ గంద్రాతి సతీష్ తెలిపారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం

ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

నాగర్‌కర్నూల్ బాలుర జూనియర్ కళాశాలలో బ్యాగులు, యూనిఫామ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్‌కర్నూల్ నవంబర్ 05 (ప్రజా కలం): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుతూ జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందించేందుకు ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగులు, యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి విద్యార్థులకు స్వయంగా బ్యాగులు, యూనిఫామ్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది ప్రతి విద్యార్థి జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి చదువులో రాణించేందుకు అవసరమైన సహకారం అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని, తల్లిదండ్రులు ఆశించిన లక్ష్యాలను సాధించి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా వారిలో చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించవచ్చని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేందర్, వైస్ చైర్మన్ బాదం రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, వార్డు కౌన్సిలర్ చంద్రకళ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కా రాజు పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు నిజాం, పడిగే శంకర్, అవంచ మాధవి, రాజేశ్వరి, కాంగ్రెస్ నాయకులు హసన్, ఇసాక్, ఖాదర్, హమీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

యువత హక్కుల సాధనకు డివైఎఫ్ఐ నిరంతర పోరాటం

47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



నాగర్‌కర్నూల్ నవంబర్ 05 (ప్రజా కలం): గురువారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి. శివశంకర్ మాట్లాడుతూ దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, పేదరికం, విద్యా, వైద్య రంగాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డివైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. యువతకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, చదువుకున్న ప్రతి ఒక్కరికీ అర్హతకు తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.యువతను సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడం, కులమత భేదాలు లేని సమాజ నిర్మాణం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, శాస్త్రీయ ఆలోచనా విధానం పెంపొందించడం డివైఎఫ్ఐ లక్ష్యాలని తెలిపారు. యువత సమస్యలపై ఐక్యంగా ఉద్యమిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో యువజనులు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, విద్యాసంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, క్రీడా రంగానికి ప్రాధాన్యతనిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మైదానాలు, వ్యాయామశాలలు ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు చందు, మహేష్, కార్తీక్, సౌమ్య, ప్రియ, పద్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

కరవు పరిస్థితులలో అర్హులైన రైతులకు

బ్యాంకర్లు అండగా నిలబడాలి

- రుణాలు ఇచ్చి వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి

- పంట రుణాల పునర్వ్యవస్థీకరణ ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించాలి - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి నవంబర్ 05:

ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్నందున అర్హులైన రైతులకు బ్యాంకర్లు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బ్యాంకర్లకు సూచించారు.గురువారం కలెక్టరేట్‌లోని వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కరువు పరిస్థితులు, రైతులకు బ్యాంకుల ద్వారా అందించాల్సిన సహాయక చర్యలు, పంట రుణాల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం కరువు ప్రభావిత మండలాలను గుర్తించిందని, జిల్లాలో చిన్న చింత కుంట,కోయిల్ కొండ తీవ్ర కరవు మండలాలుగా, గండీడ్ , హన్వాడ,మహబూబ్ నగర్ రూరల్,దేవరకద్ర అడ్డా కల్, మూసాపేట,.మహబూబ్ నగర్ అర్బన్,బాలా నగర్,రాజా పూర్,జడ్చర్ల, కౌకుంట్ల మధ్యస్థ కరవు మండలాలుగా ప్రకటించినట్లు కలెక్టర్ వెల్లడించారు కరువు ప్రభావిత ప్రాంతాల్లోని రైతులకు ఉపశమనం కల్పించేందుకు ఎస్ఎల్‌బీసీ, ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం పంట రుణాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సూచించారు. తీవ్ర కరువు ప్రభావిత రెండు మండలాలకు రైతులకు 12 నెలల మారటోరియం కల్పించడంతో పాటు రుణాల చెల్లింపు కాలపరిమితిని మొత్తం 60 నెలల వరకు(మార టోరియం తో కలిపి)పొడిగించే వెసులుబాటు కల్పించినట్లు వివరించారు. మధ్యస్థ 11 కరవు మండలాలకు రైతులకు 12 నెలల మారటోరియం కల్పించడంతో పాటు రుణాల చెల్లింపు కాలపరిమితిని మొత్తం 36 నెలల వరకు(మార టోరియం తో కలిపి)పొడిగించే వెసులుబాటు కల్పించినట్లు వివరించారు. ఈ మార్గదర్శకాలను బ్యాంకర్లు సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్నారు. కరువు పరిస్థితుల కారణంగా రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమయంలో రుణాల చెల్లింపుల కోసం వారిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావద్దని కలెక్టర్ బ్యాంకు అధికారులకు స్పష్టం చేశారు. రైతుల పట్ల మానవతా దృక్పథంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు., నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి రైతుకు రుణ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కరువు ప్రభావిత రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు పూర్తి పిసహకారం అందించాలని, రైతులకు ఆర్థిక ఇబ్బందులు తగ్గించేలా సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రైతులకు అందించాల్సిన రుణ సదుపాయాలు, రుణాల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలి మండలాల వారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి.. రైతు వేదికలు, గ్రామసభల ద్వారా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో బ్యాంకులు అందిస్తున్న సేవలు వివరించాలని అధికారులకు సూచించారు.

అర్హులైన రైతులకు కొత్త రుణాలు అందించి వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల కు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని సూచించారు. ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ ల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసే రుణాలను అర్హులకు బ్యాంకు సిబ్బంది అందించేలా చర్యలు చేపట్టాలన్నారు సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఎల్.డి.యం.చంద్ర శేఖర్,నాబార్డ్ ఏ.జి.యం.షణ్ముఖ చారి,బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లు ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలుగొట్ల పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం!

- రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలి

- డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్

గద్వాల ప్రతినిధి, నవంబర్ 5 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం, ఉండవల్లి మండలంలోని కలుగొట్ల గ్రామ పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా శ్రీకాంత్, వైస్ చైర్మన్‌గా పెద్దింటి రాముడు ప్రమాణ స్వీకారం చేశారు.



ఈ కార్యక్రమానికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.. సహకార సంఘాలు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సహకారంతో వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడుతూ రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, పీఏసీఎస్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పాచర్ల కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీను, మండల అధ్యక్షుడు వెంకటేష్, మాజీ అధ్యక్షుడు గోపాల్, పీఏసీఎస్ వడ్డేపల్లి చైర్మన్ నాగరాజు, పీఏసీఎస్ క్యాతూర్ చైర్మన్ నర్సన్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి సేవలాల్ యూత్ అసోసియేషన్ ఆర్థిక చేయూత

- లావుడియా రూప్లి కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, నగదు అందజేత



ప్రజాకలం న్యూస్ మరిపెడ, నవంబర్ 5: మరిపెడ మండలం, గుండెపుడి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి సేవా భావంతో అండగా నిలుస్తూ సేవలాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. నవంబర్ 5, 2026న లావుడియా రూప్లి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అసోసియేషన్ సభ్యులందరూ కలిసి అరకింట బియ్యం, కుటుంబానికి అవసరమైన నిత్యావసర వస్తువులతో పాటు నగదు రూపంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ సామాజిక బాధ్యతగా భావించి ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, భవిష్యత్తులోనూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఆర్థిక సహాయం అందించిన సేవలాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు:

బర్మావత్ బాలాజీ, బర్మావత్ సోమన్న, అజ్మీర నరేష్, పెద్దపులి కుమార్, నాగరాజు, శ్రీకాంత్, విజయ్ కుమార్, వీరస్వామి, తరుణ్, సాయికుమార్, మహేందర్, రాజేష్, వెంకన్న, ప్రసాద్, నాగరాజు, శ్రీనివాస్, సుమన్, ప్రవీణ్, లింగ, రూప్ల, దేవేందర్, వెంకన్న, భావనత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో పండుగ సాయన్న భారీ విగ్రహం

భావితరాలకు పండుగ సాయన్న పోరాట చరిత్రను అందిస్తాం: ప్రభుత్వ విప్ లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి నవంబర్ 05: పేద ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వీరుడు పండుగ సాయన్న పోరాట చరిత్రను భావితరాలకు సగర్వంగా అందిస్తామని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే లి యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి పేర్కొన్నారు. తెలంగాణ రాబిన్ హుడ్ గా పేరుగాంచిన పండుగ సాయన్న ఆశయాలు, త్యాగాలను స్మరించుకునేలా పేదల తిరుపతి గా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ దేవాలయ ప్రాంగణంలో పండుగ సాయన్న భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మన్యంకొండలో అనువైన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పండుగ సాయన్న జీవితం, పేదల కోసం చేసిన పోరాటాలు నేటి యువతకు, భావితరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయన్నారు. ఆ మహనీయుని పోరాట పటిమను ప్రజల్లో సజీవంగా ఉంచడమే విగ్రహ ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. స్థల పరిశీలన పూర్తయినందున, పరిపాలనాపరమైన పనులను వేగవంతం చేసి త్వరలోనే విగ్రహ ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. అనంతరం నిర్మాణంలో ఉన్న తెలంగాణ టూరిజం హోటల్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఓబ్లాయిపల్లి సర్పంచ్ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య, మల్లు అనిల్ రెడ్డి, భాజా, చంద్రమౌళి, తుప్పలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రుల ఔషధాల నిల్వకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ నవంబర్ 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన ఔషధాలను వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) భవనంలో నిల్వ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని టగుల్జార్ మార్కెట్ ఏరియాఊ వైద్య విధాన పరిషత్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వైద్య కళాశాల అనాటమీ విభాగంలో నిల్వ ఉంచిన ఔషధాలను అవసరాలకు అనుగుణంగా టీవీవీపీ భవనానికి తరలించాలని సూచించారు. ఔషధాల అవసరం, ప్రాధాన్యత ఆధారంగా క్రమబద్ధంగా నిల్వ చేయాలని, వాటి సరఫరా, నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవాలని ఆదేశించారు.ఔషధాలు పాడవకుండా సురక్షితమైన ప్రదేశంలో భద్రపరచాలని, నిల్వ కేంద్రానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డీసీహెచ్ఎస్ కాశీనాథ్, అధికారులు సౌమ్య, వంశీ మాధవ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పుష్కరాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

భద్రత, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ నవంబర్ 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) రానున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాసరతో పాటు జిల్లాలోని పుష్కర ప్రాంతాల్లో భక్తులు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు ఆచరించేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృతంగా పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, స్పష్టమైన ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పుష్కర ఘాట్ల వద్ద నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టడంతో పాటు, భక్తులకు మార్గనిర్దేశం చేసేందుకు అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులతో పాటు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి కూడా అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు.భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. పుష్కర ప్రాంతాల్లో అవసరమైన అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్బీ ఈఈలు సందీప్, సుభాష్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీలైనంత త్వరగా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి

- తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు

తల్లాడ నవంబర్ 5 ప్రజా కలం న్యూస్ ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని గురువారం తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు (బి.వి.ఆర్) నీలాద్రి ఆలయ డైరెక్టర్ రామ లక్ష్మణ్, టౌన్ ప్రెసిడెంట్ భద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాద్ , ఆధ్వర్యంలో తల్లాడ పట్టణంలో గడపగడపకు వెళ్లి ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించి ఓటును అభ్యర్థించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం వరంగల్ నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక శాసన సభ్యురాలు మట్ట రాగమయి ఆధ్వర్యంలో ఎక్కువ మెజార్టీ సత్తుపల్లి నియోజకవర్గం నుండి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వం లో కొనసాగుతున్న ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమాన్ని అభివృద్ధిని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం నాయకులు రామారావు కోటేరు వెంకటరెడ్డి పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు



నాగర్ కర్నూల్ జిల్లాలో 38,377 మంది పట్టభద్రుల ఓటర్ల నమోదు

80 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి.. పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పిస్తాం: కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్ కర్నూల్, నవంబర్ 05 (ప్రజా కలం): జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తూ, పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పట్టభద్రుల ఓటరు నమోదు, దరఖాస్తుల పరిశీలన పురోగతిపై వివరాలు వెల్లడించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 38,377 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. నమోదైన దరఖాస్తుల్లో సుమారు 80 శాతం పరిశీలన పూర్తయిందని, మరో 1,426 దరఖాస్తులు పరిశీలనకు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పెండింగ్ దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నియోజకవర్గాల వారీగా నమోదైన పట్టభద్రుల ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 12,539 మంది, అచ్చంపేటలో 9,329 మంది, కొల్లాపూర్‌లో 7,041 మంది, కల్వకుర్తి నియోజకవర్గంలో 9,468 మంది ఓటర్లుగా నమోదయ్యారు.ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విద్యార్హత ధ్రువపత్రాలు, ఇతర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని స్పష్టం చేశారు.కల్వకుర్తి నియోజకవర్గంలో ఒక దరఖాస్తుదారుడు నకిలీ విద్యార్హత ధ్రువపత్రం సమర్పించినట్లు వచ్చిన ఫిర్యాదుపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి కలెక్టర్ వివరించారు. ఓటరు నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పట్టభద్రుల ఓటరు జాబితా ప్రామాణికంగా ఉండేలా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఐదు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



నిర్మల్ నవంబర్ 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు..గురువారం ముధోల్ మండలం లోని వడ్తాల, లోకేశ్వరం మండలం లోని కనకాపూర్, అబ్దుల్లాపూర్, ధర్మోరా, పంచగుడి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు..గ్రేడ్ ఎ రకానికి క్వింటాలుకు 2461 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2441 రూపాయల ధర ఉందన్నారు. మార్కెట్ లో ధర తగ్గితే మద్దతు ధర కల్పించేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు..7 సన్న రకాలకు అదనంగా 500 రూపాయల బోనస్ లభిస్తుందని అన్నారు..ప్రస్తుతం వర్షాభావ పరిస్థితు లు తలెత్తిన తరుణం లో ప్రభుత్వం రైతును ఆదుకునేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.. రైతు భరోసా నిధులను ప్రభుత్వం సత్వరమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే కు పలు సమస్య లు విన్నవించారు.. కార్యక్రమం లో సర్పంచ్ లు కరిపే రమేష్, సునీల్, భోజన్న, సంజీవ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సాగౌడ్, ముధోల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కిష్టయ్య,లోకేశ్వరం మండల నాయకులు మాజీ సర్పంచ్ శ్రీధర్, సీనియర్ నాయకులు బద్దం గంగారెడ్డి, బిజెపి లోకేశ్వరం మండల అధ్యక్షులు సాయన్న, సంటెన్న,జయసాగర్ రావ్, మంద భాస్కర్, వెంకట్ రెడ్డి,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు..
ప్రభుత్వ భవన నిర్మాణాల పరిశీలన..వడ్తాల గ్రామం లో గ్రామపంచాయతీ భవనం, మహిళా సమైక్య భవన నిర్మాణా లను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పరిశీలించారు. పనులను వేగవేంతం చేయాలని సూచించారు...
పలువురి కి పరామర్శ.. కనకాపూర్ గ్రామం లో మాజీ సర్పంచ్ చిన్న గంగాధర్,దెబ్బడి పోశెట్టి లు అనారోగ్యం బారిన పడటం తో వారిని పరామర్శించారు... ధైర్యం గా ఉం డాలని సూచిన్తూ ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు..

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ముఖ్యమంత్రి దృష్టికి ఉద్యోగుల డిమాండ్లను తీసుకెళ్తా: ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి



నాగర్ కర్నూల్ నవంబర్ 05 (ప్రజా కలం): జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్‌లో 24 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ఇప్పటికే రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. సమ్మె చేస్తున్న ఉద్యోగులు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, 180 రోజుల ప్రసూతి సెలవులు కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. అదేవిధంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి తమ సేవలను గుర్తించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సునీంద్ర మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.
ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని జేఏసీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ దామగట్ల కుమార్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, జేఏసీ ప్రతినిధులు, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

సర్కారు బడుల ప్రగతికి ప్రజా సహకారం కీలకం

-రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,హెచ్ఎం ఈర్ల సమ్మయ్య



పెద్దపల్లి,నవంబర్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల సమగ్ర వికాసం ప్రజాప్రతినిధులు, ప్రజలు, తల్లిదండ్రుల క్రియాశీలక భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య స్పష్టం చేశారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.సమావేశంలో విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలు,విద్యా ప్రగతిపై సమగ్ర సమీక్ష చేపట్టారు. తల్లిదండ్రుల సమక్షంలోనే పిల్లల ప్రోగ్రెస్ కార్డులను అందజేయగా,విద్యార్థుల మార్కులను పరిశీలించిన తల్లిదండ్రులు ప్రగతి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కార్డులపై సంతకాలు చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ,ఉద్యోగ,ఉపాధి రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.నాణ్యమైన, ఉచిత విద్యను అందించే ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు.అనంతరం పాఠశాల విద్యార్థి గొడుగు రాహుల్ కుమార్ జన్మదిన వేడుకలను ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు ఘనంగా జరిపారు.ఉపాధ్యాయులు రాహుల్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు శ్రీవాణి,సవంతి,సరితలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

పంట నష్టాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ



నాగర్‌కర్నూల్, నవంబర్ 05 (ప్రజాకలం) : ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్ చేశారు. గురువారం నాడు జిల్లాలోని సిపిఐ కార్యాలయం కామ్రేడ్ లక్ష్మణాచారి భవనం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రైతులకు జరిగిన పంట నష్టాలను అంచనా వేసి తగిన పరిహారం అందించాలని, ఈ పరిస్థితిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కరువు యాత్ర నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. నవంబర్ 2 నుంచి ప్రారంభమైన కరువు యాత్రలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు రోజులపాటు సీపీఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వ బృందాలు పర్యటించారు.నవంబర్ 2న వనపర్తి జిల్లాలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాల నరసింహ, జిల్లా కార్యదర్శి విజయ రాములు పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.నవంబర్ 3న మహబూబ్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గాల్లో సీపీఐ నవంబర్ 4న నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి, బల్మూరు, అచ్చంపేట, అమ్రాబాద్, పదర మండలాల్లో బాల్ నరసింహ మాజీ ఎమ్మెల్యే అల్లా వెంకటరెడ్డి తో పాటు జిల్లా నాయకుల బృందం పర్యటించారు. క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి పంట నష్టాల వివరాలను సేకరించినట్లు నాయకులు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటన ద్వారా సేకరించిన వివరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. పంట నష్టాలను జాతీయ విపత్తుగా ప్రకటించి బాధిత రైతులకు తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్, రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య, కౌకుంట్ల కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, అనుబంధ ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

కొత్త చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

ప్రకృతి అందాలకు నష్టం కలగకుండా మహబూబ్‌నగర్ నగరానికి తలమానికంగా తీర్చిదిద్దుతాం: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి నవంబర్ 05: మహబూబ్‌నగర్ నగరంలోని కొత్త చెరువు కట్టను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే లి యెన్నం శ్రీనివాస్ రెడ్డిలి తెలిపారు. గురువారం ఆయన ఆర్కిటెక్ట్‌ల బృందంతో కలిసి కొత్త చెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త చెరువు అభివృద్ధికి సంబంధించి పర్యాటకులను ఆకర్షించేలా చేపట్టాల్సిన పనులు, కల్పించాల్సిన సౌకర్యాలపై ఆర్కిటెక్ట్‌ల బృందానికి పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రకృతి అందాలకు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కొత్త చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, మహబూబ్‌నగర్ నగరానికి తలమానికంగా నిలిచేలా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడంతో పాటు పర్యాటకులను ఆకర్షించే ప్రదేశంగా కొత్త చెరువును అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నిహారిక

చిన్నారుల యోగక్షేమాలు తెలుసుకొని, విద్య ప్రాధాన్యతపై అవగాహన



నాగర్‌కర్నూల్, నవంబర్ 05 (ప్రజాకలం): రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణంలోని జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం చిల్డ్రన్ హోమ్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి నిహారిక గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా చిల్డ్రన్ హోమ్‌లోని చిన్నారులతో ఆమె ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు నిత్యం మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులతో పాటలు పాడించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమైనదని, ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. చిన్నారులకు ఏవైనా సమస్యలు ఉన్నా, సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఆర్య, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు, సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ



తల్లాడ. నవంబర్5 ప్రజాకలం న్యూస్

తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం తల్లాడ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దగ్గుల మోహన్ రెడ్డి, బొడ్డు శ్రీను లకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు (బి.వి.ఆర్), తల్లాడ టౌన్ ప్రెసిడెంట్ భద్రారెడ్డి, మొక్క బసవయ్య, మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాదు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లాడ పట్టణంలో అర్హులైన లబ్ధిదారులకు అందరికీ జిల్లా మంత్రుల సహకారంతో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు,. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. మురుసు తుఫాన్ కారణంగా సత్తుపల్లి బేతుపల్లిలో వరదల కారణంగా చిక్కుకున్న మత్స్యకారులను ఎస్డిఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రాత్రి మొత్తం అక్కడే ఉండి ఆరా తీస్తూ క్షేమంగా తిరిగి రావడంలో కృషిచేసిన జిల్లా మంత్రులకు సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ కి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యుగంధర్, రామారావు లబ్ధిదారులు కార్యకర్తలు పాల్గొన్నారు

భవ్యాను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ)



తల్లాడ నవంబర్ 5 ప్రజా కలం న్యూస్ తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గుమ్మా వలరాజు మనవరాలు భవ్య ప్రతాన కార్యక్రమం గురువారం కృష్ణాజిల్లా కంభంపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, అన్నారుగూడెం గ్రామ ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ) హాజరై భవ్యకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం కృష్ణయ్య, గుమ్మా వలరాజు, పేరసాని నరసింహారావు, గుమ్మా నరేష్, గుమ్మా హరి, దిరిశాల నరసింహారావు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి..

తల్లాడ మండలంలో పడిపోయిన పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..




తల్లాడ నవంబర్ 5 ప్రజా కలం న్యూస్ ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని గొల్లగూడెం, బిల్లుపాడు గ్రామాల్లో మురుసు తుఫాన్ ప్రభావంతో పడిపోయిన వరి పంట పొలాలను గురువారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కొద్దిసేపు మాట్లాడారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే పంట నష్ట సర్వే చేసి రిపోర్టును ప్రభుత్వానికి పంపించాలని, ప్రభుత్వం కూడా రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్, జిల్లా నాయకులు కోడూరు వీర కృష్ణ, దగ్గుల శ్రీనివాసరెడ్డి, అశోక్, వీరయ్య, కేతినేని చలపతిరావు, ఇంజం కృష్ణార్జునరావ్, రుద్రాక్ష బ్రహ్మం, వేమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం లీగ్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ షకీల్‌కు ఘన సన్మానం

ఖమ్మం, నవంబర్ 05(ప్రజా కలం న్యూస్)

భారత ఐక్య ముస్లిం లీగ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ షకీల్‌ను తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరివల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రెస్ట్ ఇన్ హోటల్ సమావేశ మందిరంలో గురువారం భారత ఐక్య ముస్లిం లీగ్ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధుల సమావేశం జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ఆహ్వానం మేరకు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు గురవయ్య, మునగలేటి వీరస్వామి, పిల్లిగుండ్ల ముత్తయ్య, కృష్ణమురళి, మధు, తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా దామాల రవన్న

మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత.



పాలేరు నవంబర్ 05(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగర పరిధిలోని 59వ డివిజన్ దానవాయిగూడెంకు చెందిన వసుకుల రవి మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని 59వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దామాల రవన్న పరామర్శించారు.పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అభిమాని, బెల్లం వేణుగోపాల్ అనుచరుడైన దామాల రవన్న. వసుకుల రవి,మృతి విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. దశదిన కార్యక్రమ నిర్వహణ నిమిత్తం రూ. 5,000, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ. ఎలాంటి ఆపద వచ్చినా అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీతో పాటు తాను కూడా ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో 59వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లూరి మధుబాబు, అనబత్తుల వెంకటేశ్వర్లు, మద్దెల ఉపేందర్, నాగటి బిక్షం, సామిరెడ్డి లింగారెడ్డి, కోడిపుంజుల సీతారాములు, వెంపటి సంతోష్, బత్తుల రవి, మరపాక కరుణాకర్, కొట్టే పాపారావు, జాల కోటయ్య, బత్తుల వెంకన్న, నాగంటి సంగయ్య, గురుమూర్తి, షేక్ నాగులమీరా, పసుపులేటి కృష్ణ, జానీ, మద్దెల ఉదయ్, చిటిక వినయ్, దార నాగరాజు, మద్దెల వినయ్, షేక్ అంజాద్, దామాల ప్రసాద్, మట్టపల్లి ఉదయ్, ఎస్.కె. రసూల్, వెలుపుల మల్లికార్జున్, పెండ్రా ప్రసాద్, బండి శ్రీకాంత్, వల్లెపు ప్రవీణ్, బండి కార్తీక్, రాజేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శభాష్.. ఎస్డీఆర్ఎఫ్!

వరద సహాయక చర్యల్లో మీ సేవలు మరువలేనివి

సిబ్బందిని అభినందించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం నవంబర్ 05(ప్రజా కలం న్యూస్)

సత్తుపల్లి భారీ వర్షాలు, వరదలతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్న వేళ ప్రాణాలకు తెగించి సహాయక చర్యల్లో పాల్గొన్న రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్) సిబ్బంది సేవలు మరువలేనివని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. బేతుపల్లి చెరువు ఉప్పొంగిన ప్రాంతంతో పాటు దమ్మపేట మండలంలోని పలు గ్రామాలకు వరద ముప్పు ఏర్పడిన సమయంలో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది తక్షణమే స్పందించి చేపట్టిన సహాయక చర్యలను అభినందించారు. గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి పొంగులేటి సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్ద చెరువు వద్ద పరిస్థితిని పరిశీలించారు. అనంతరం దమ్మపేట మండలంలో మల్లెపూల వాగు, ముసలిబంధం చెరువుల వద్ద గండ్లు పడిన ప్రాంతాలను సందర్శించి వరద పరిస్థితులను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వారికి శాలువాలు కప్పి సత్కరించారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో చూపిన తెగువకు ప్రభుత్వం తరపున అభినందనలు తెలిపారు.

మల్లారెడ్డి ఫాం హౌస్ తొలగింపు



హైదరాబాద్ : మాజీ మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన ఫామ్‌హౌస్‌పై హైడ్రా చర్యలు చేపట్టింది. ఫాక్స్ సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన ఫామ్‌హౌస్ ప్రహరీ గోడతో పాటు ప్రధాన గేటును అధికారులు బుల్డోజర్ల సహాయంతో కూల్చివేశారు. ఫాక్స్ సాగర్ చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించడానికి హైడ్రా అధికారులు భారీ స్థాయి ఆపరేషన్ ప్రారంభించారు. దూలపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 124 పరిధిలో మల్లారెడ్డి కుటుంబ సభ్యుల ఫామ్‌హౌస్ ఉంది. అక్కడ దాదాపు 15 ఎకరాల భూమి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తుందని అధికారులు గుర్తించారు. చెరువు పరిధిలో మట్టి పూడ్చివేసి నిర్మాణాలు చేపట్టినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో గోడ, గేటును తొలగించారు. జీడిమెట్లలోని సర్వే నెంబర్లు 41, 42 పరిధిలో ఉన్న మరో 20 ఎకరాల విస్తీర్ణంలోని ప్రహరీ గోడలను కూడా అధికారులు నేలమట్టం చేశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన దాదాపు అర కిలోమీటరు పొడవైన కట్టను, దానికి ఆనుకుని ఉన్న గోడలను, ఇనుప ఫెన్సింగ్‌ను ఆపరేషన్‌లో భాగంగా పూర్తిగా తొలగించారు. న్యాయవాది అభ్యంతరం కూల్చివేతల సమయంలో సుప్రీంకోర్టు న్యాయవాది సౌరభ్ రాజ్ వర్మ హైడ్రా చర్యలను అడ్డుకునే ప్రయత్నం చేశారని తెలిసింది. అయితే, సంఘటనా స్థలంలోనే ఉన్న అధికారులు చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను స్పష్టంగా చూపించి, కూల్చివేతను కొనసాగించారు. ఫాక్స్ సాగర్ చెరువును ఆక్రమణల నుండి రక్షించి, పూర్వ వైభవం తీసుకురావడమే తమ లక్ష్యమని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. ఈ చర్యలపై మల్లారెడ్డి కుటుంబం ఎలా స్పందిస్తుందో, హైడ్రా తదుపరి చర్యలు ఎలా ఉండబోతున్నాయో వేచి చూడాల్సి ఉంది. తెలంగాణ నీటిపారుదల శాఖ నిబంధనల ప్రకారం చెరువుల ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) పరిధిలో ఎలాంటి నిర్మాణాలు, మట్టి నింపడాలు చేయడానికి వీల్లేదు. అలాగే ఎఫ్‌టీఎల్ సరిహద్దు నుంచి 30 మీటర్ల వరకు బఫర్ జోన్‌గా పరిగణిస్తారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలోని చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడటానికి, వరద ముప్పును నివారించడానికి తెలంగాణ ప్రభుత్వం 'హైడ్రా'ను ప్రత్యేక అధికారాలతో ఏర్పాటు చేసింది.

పైరేట్స్ మట్టి కరిపించిన ఇండియన్ నేవీ

ముంబై : భారత నావికాదళం సముద్ర భద్రతలో కీలక పాత్ర పోషిస్తుంది. సోమాలియా ఈశాన్య తీరం దగ్గర సాయుధ సముద్రపు దొంగలు హైజాక్ చేసిన ఇరానియన్ ఫిషింగ్ నౌక అజి నిని భారత నావికాదళం విజయవంతం గా రక్షించింది. 48 గంటలకు పైగా సాగిన ఆపరేషన్‌లో 20 మంది సిబ్బందిని ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు లేకుండా సురక్షితంగా విడిపించారు. అక్టోబర్ 29న సోమాలియా ఈశాన్య తీరంలో బందర్ బైలాహఫున్ ప్రాంతం మధ్య సాయుధ దొంగల ముఠా సుమారు 12 మంది అజిని నౌకను స్వాధీనం చేసుకుంది. ఈ నౌకను వాణిజ్య నౌకలపై మరిన్ని దాడులకు మదర్ షిప్ గా ఉపయోగించే అవకాశం ఉందని మారిటైమ్ భద్రతా సంస్థలు హెచ్చరించాయి. నౌక తూర్పు వైపు వాణిజ్య మార్గాల దిశగా కదులుతుం డటంతో భారత నావికాదళం వెంటనే చర్యలు చేపట్టింది. భారత నావికాదళం యుద్ధనౌక ఎఐఎన్ కోల్‌కత్తా సహా సముద్ర నిఘా విమానం (ఖ-8ఏ) సహాయంతో నౌకను గుర్తించి దాని కదలికలను నిరంతరం పర్యవేక్షించింది. నౌక తప్పించుకోకుండా క్యాలిబ్రేటెడ్ నాన్-కైనెటిక్ చర్యలతో అడ్డుకుంది. భారత వైమానిక దళం సి-17 విమానం ద్వారా మెరైన్ కమాండోలు (మార్కోస్) ను పారాడ్రాప్ చేసి త్వరితగతిన ఆపరేషన్ పూర్తి చేశారు. నవంబర్ 2న ఈ ఆపరేషన్ విజయవంతంగా ముగిసింది. దొంగల నుంచి భారీ సంఖ్యలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ ముంబై నుంచి 3,000 కి.మీ.కు పైగా దూరంలో జరిగింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ విజయాన్ని అభినందిస్తూ, మూడు వేల కిలోమీటర్ల దూరంలో 48 గంటల సమన్వయ ఆపరేషన్‌లో అజిని నౌకలోని 20 మంది సిబ్బందిని సాయుధ దొంగల నుంచి సురక్షితంగా రక్షించిన భారత నావికాదళానికి అభినందనలు తెలిపారు.భారత వైమానిక దళం సకాలంలో అందించిన నిఘా సహకారంతో జరిగిన ఈ చర్య నావికాదళం యొక్క అధిక ఆపరేషనల్ రెడీనెస్‌ను చూపిస్తుందని పేర్కొన్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో సముద్రయాన సిబ్బంది భద్రత, కీలక వాణిజ్య మార్గాల రక్షణ, సురక్షితమైన సముద్ర వాతావరణం నిర్ధారణకు భారత నావికాదళం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

నవంబర్ 29లోగా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి

లేకపోతే రాహుల్ గాంధీ నివాసం ముట్టడిస్తాం : జస్టిస్ చంద్రకుమార్

ఖమ్మం నవంబర్ 05(ప్రజా కలం న్యూస్) వెలుగుమట్ల భూదాన భూమి బాధితులైన అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కేతవరపు కృష్ణారావు అధ్యక్షతన టిటిడిసిలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. భూదాన భూమిలో 15 ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చివేసిందని పేర్కొన్నారు . బాధితుల పోరాట ఫలితంగా 311 మందికి అదే ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు . అయితే మిగిలిన బాధితుల్లో అర్హులైన వారికి కూడా ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ గత కలెక్టర్ , రెవెన్యూ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశామని చెప్పారు . అర్హుల జాబితాను మంత్రికి అందించినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు . నవంబర్ 29వ తేదీ వరకు ప్రభుత్వానికి గడువు ఇస్తున్నామని , అప్పటిలోగా అర్హులందరికీ ఇళ్లపై స్పష్టమైన ప్రకటన చేయకపోతే తాను ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు . అన్ని సంఘాలను కలుపుకొని రాహుల్ గాంధీ నివాసాన్ని ముట్టడిస్తామని ప్రకటించారు . బీసీ , ఎస్సీ , ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ.. వెలుగుమట్ల భూదాన భూమిలో మిగిలిన 20 ఎకరాలను అర్హులైన బాధితులకు కేటాయించాలని డిమాండ్ చేశారు . స్థానిక ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు మిగిలిన బాధితులకు ఇళ్ల మంజూరు కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు . బాధితులకు న్యాయం జరగకపోతే ఖమ్మం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వరకు పాదయాత్ర చేపడతామని తెలిపారు . ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది వంజాకుల లక్ష్మీనరసయ్య , బహుజన నాయకులు లిక్కి కృష్ణారావు , వెలుగుమట్ల భూదాన భూమి బాధితులు తదితరులు పాల్గొన్నారు .

ఖమ్మంలో బియ్యం దుకాణాలపై సంయుక్త తనిఖీలు

53 బియ్యం బస్తాలు సీజ్, వ్యాపారులకు జరిమానా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్.



ఖమ్మం, నవంబర్ 05(ప్రజా కలం న్యూస్) జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా పౌర సరఫరాల అధికారి, లీగల్ మెట్రాలజీ అధికారి సంయుక్తంగా ఖమ్మం పట్టణంలోని పలు కిరాణా, రైస్ స్టోర్లలో గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. ఈ తనిఖీల సమయంలో బియ్యం బస్తాలపై ముద్రించిన బరువు కంటే తక్కువ బరువు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు, నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను అమలులో ఉన్న లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం సంబంధిత వ్యాపారులపై జరిమానా విధించడమే కాకుండా, తక్కువ బరువు ఉన్న బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా మామిళ్లగూడెంలోని లక్ష్మీ వేంకటేశ్వర కిరాణా డ జనరల్ మర్చంట్ లో రూ. 18 వేల విలువగల 12 బస్తాలు, శ్రీ లక్ష్మీ బాలాజీ కిరాణా డ జనరల్ స్టోర్ లో రూ. 28,500 విలువగల 15 బస్తాలు సీజ్ చేశారన్నారు. అలాగే కస్బా బజార్‌లోని షేక్ జానీమియా రైస్ స్టోర్స్ లో రూ. 7,500 విలువగల 5 బస్తాలు, సుపీరియర్ ఎంటర్ ప్రైజెస్ లో రూ. 42 వేల విలువగల 21 బియ్యం బస్తాలను అధికారులు సీజ్ చేశారన్నారు. మొత్తంగా నాలుగు దుకాణాల్లో కలిపి రూ. 96 వేల విలువైన 53 బియ్యం బస్తాలను సీజ్ చేసినట్లు పౌర సరఫరాల అధికారి తెలిపారు.

ఈ సందర్భంగా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. బియ్యం బస్తాలపై ముద్రించిన తూకం ప్రకారమే విక్రయాలు జరపాలని, తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు. వినియోగదారులకు సరైన పరిమాణంలో సరుకులు అందేలా చూడటానికి జిల్లాలోని వ్యాపారులందరూ అధికారుల తనిఖీలకు సహకరించాలని కోరారు.

అధికారుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వద్దు

అధికారులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలు



సత్తుపల్లి నవంబర్ 5ప్రజా కలం న్యూస్

సత్తుపల్లి సింగరేణి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. శాఖల వారీగా జరుగుతున్న పనులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అలాగే, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మధ్య సమన్వయం పెంపొందించుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర్ ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరాల నియంత్రణకు సమర్థవంతంగా కృషి చేయాలి

మోటకొండూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

మోట కొండూరు,నవంబర్ 05 (ప్రజా కలం)

మోటకొండూరు పోలీస్ స్టేషన్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు,రిజిస్టర్లు, కేసుల వివరాలు మరియు పోలీస్ శాఖలోని వివిధ విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి, పోలీస్ స్టేషన్ నిర్వహణ,సిబ్బంది విధుల నిర్వహణపై సమీక్షించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు,ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరాల నియంత్రణకు సమర్థవంతంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్పీ గారు సిబ్బందికి ఆదేశించారు.ఈ తనిఖీలో మోటకొండూర్ ఎస్ఎచ్ఓ బి. కుమారస్వామి,ఏఎస్ఐ ప్రకాష్ ఇతర పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

సార్లరావులపల్లిలో ఘనంగా ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి.. సర్పంచ్ శ్రీను నాయక్‌కు అభినందనలు

కందుకూరు, నవంబర్ 5 (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం సార్లరావులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాణప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత



పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొని ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందారు.

సర్పంచ్ శ్రీను నాయక్‌కు అభినందనలు

గ్రామ సర్పంచ్ విస్లావత్ శ్రీను నాయక్ చొరవ తీసుకుని ఎంతో సుందరంగా ఆలయాన్ని నిర్మించడం పట్ల డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం ఆధ్యాత్మిక భావనలను పెంపొందించడంతో పాటు సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించేందుకు దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాణా ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ గౌడ్, సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

-పెండింగ్ వేతనాలు,పీఎఫ్,ఈఎస్ఐ సమస్యలపై చర్చ

సిద్దిపేట, నవంబర్ 5 (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.జిల్లా ఉపాధి కల్పనాధికారి డీఆర్ ప్రియాంక,ఆడిట్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ వేతనాలు,ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో పేర్లు నమోదు కాకపోవడం,ఏజెన్సీల ద్వారా ఎదురవుతున్న ఇబ్బందులు,పీఎఫ్,ఈఎస్ఐ చెల్లింపులు,కార్మిక చట్టాల ప్రకారం ఉద్యోగులకు కల్పించాల్సిన హక్కులు తదితర అంశాలను సమావేశంలో ప్రస్తావించారు.వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం, తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ జేఏసీ,కలెక్టరేట్ ఉద్యోగుల సంఘం నాయకుల సమక్షంలో చర్చించారు.సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సమావేశంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల విక్రమ్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు నిమ్మ సురేందర్‌రెడ్డి, కలెక్టరేట్ అధ్యక్షుడు సుమన్,ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ రాష్ట్ర జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నమళ్ల యాదగిరి,వర్కింగ్ ప్రెసిడెంట్ రాజమల్లు,కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కపిల్‌రెడ్డి,వానవి,నుమలత,మౌనిక,గౌతమి, రాజేష్,భిక్షపతి,అభిలాష్,నాగరాజుతో పాటు జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న పలువురు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





నవజాత శిశు మరణాల రేటును సింగిల్ డిజిట్‌కు తగ్గించడమే లక్ష్యం

: జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి -'సంకల్ప్' కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా, నవంబర్ 05 (ప్రజా కలం)

నవజాత శిశు మరణాల రేటును జిల్లాలో గణనీయంగా తగ్గించి,సింగిల్ డిజిట్‌కు తీసుకురావడమే లక్ష్యంగా 'సంకల్ప్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన 'సంకల్ప్' కార్యక్రమం అమలుపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కలెక్టర్ పాల్గొని, సంబంధిత వైద్యాధికారులతో చర్చించారు.గతంలో ఆదిలాబాద్ జిల్లాలో ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ తణిగైనాథన్ ఆధ్వర్యంలో విజయవంతంగా అమలు చేసిన 'సంకల్ప్' కార్యక్రమం అనుభవాలను యాదాద్రి భువనగిరి జిల్లాలోనూ వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.బీబీనగర్ ఎయిమ్స్ సహకారంతో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ తణిగైనాథన్ ప్రత్యేక సెషన్ నిర్వహించి,ఆదిలాబాద్ జిల్లాలో కార్యక్రమం అమలు చేసిన విధానం,సాధించిన ఫలితాలు, నవజాత శిశు మరణాల నివారణకు అనుసరించాల్సిన పద్ధతులు,జిల్లాలో అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికపై వివరించారు.

నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణ,గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు, సురక్షిత ప్రసవాలు, ప్రసవానంతర సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా చర్చించారు. హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించడం, పుట్టిన వెంటనే శిశువులకు అవసరమైన వైద్య సంరక్షణ కల్పించడం,వైద్య సిబ్బంది నిరంతర పర్యవేక్షణతో పాటు అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయడం ద్వారా శిశు మరణాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.నవజాత శిశు సంరక్షణ,అంచనా చెకప్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ సూర్యశ్రీ రావు, ఏహెచ్ రామన్నపేట మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సీహెచ్సీ ఆలేరు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జె. స్వప్న రాథోడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యాదాద్రి పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ కవిత, డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్

తుర్కపల్లి, నవంబర్ 05 (ప్రజా కలం)

మండలంలోని పలు గ్రామాల వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు తుర్కపల్లి పిఎసిఎస్ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని గంధమళ్ళ, వీరారెడ్డిపల్లి ఇబ్రహీంపూర్, దత్తయవల్లి, వెంకటాపూర్, తుర్కపల్లి,వాసలమర్రి, తిరుమలాపూర్,చిన్న లక్ష్మాపూర్ గ్రామాల్లో పిఎసిఎస్ మరియు ఐకెపి సెంటర్ల ను గురువారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకే కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని ఈ సందర్భంగా కోరారు. కొనుగోలు చేసిన మూడు రోజుల్లో ప్రభుత్వం డబ్బులు రైతు ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి,వైస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా విజిలెన్స్ మెంబెర్ మోహన్ బాబు, సీనియర్ నాయకులు దేవరుప్పుల ఐలయ్య, సర్పంచ్లు బొత్త రాములు,లక్ష్మి, రాంరెడ్డి, రజిత,తిరుపతిరెడ్డి, సోమల వెంకటేష్,మాధవి కర్ణాకర్,లావణ్య జాంగిర్, రేణుకా వెంకటేష్,సంతోష భాస్కర్ రెడ్డి,డైరెక్టర్లు నారాయణ రెడ్డి,శ్రీనివాస్, హన్మంతు నాయక్,వినోద్ నాయక్,లలిత,రవి,మహేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వెంకటేష్ , ఉప సర్పంచులు శివ రాములు,కిసాన్,బాలరాజ్, పార్వతి చిన్న నాయక్ నాయకులు మన్నే మహేష్, వల్లపు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు,వంశీ,బాబు, నవీన్,కర్ణాకర్ రెడ్డి,సికోటి కిషన్,కిష్టయ్య,శ్రీశైలం, ఎల్లేష్,మహేందర్, గడిపే నర్సిములు,రాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు



రైతు సంఘం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి

దాసరి పాండు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

బొమ్మలరామారం,నవంబర్ 05 (ప్రజా కలం)

రైతు సంఘం ఆలిండియా మహాసభలు జయప్రదం చేయాలని,నల్గొండలో జరిగే బహిరంగ సభలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు గురువారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండల కేంద్రంలో ఈనెల 15, 16,17,18 తేదీల్లో నల్లగొండలో జరిగే ఆల్ ఇండియా రైతు సంఘం మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారుఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా ఉన్నాయని అన్నారు రైతులు దేశానికే వెన్నుముక అని అన్నారు రైతులు పండించిన పంటను దేశంలో ఉన్న ప్రజలందరికీ అన్నం పెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా అనేక కొత్త చట్టాలు తీసుకొస్తూ వ్యవసాయం కార్పొరేట్ పరం చేయడం కోసం కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ పేరుతో భూములను కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు రైతుల వద్ద భూమి లేకుండా అనేక రూపాలుగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నాయని అన్నారు


ప్రాజెక్టుల పేరుతో రోడ్ల పేరుతో పరిశ్రమల పేరుతో భూములను తీసుకుంటుందని అని అన్నారు రైతులు పండించిన పంటను కూడా సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు రైతులు పండించిన వరి ధాన్యం వర్షాలు రావడంతో ధాన్యం తడిసి ప్రభుత్వం కొనక తీసుకొచ్చిన అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఈ నెలలో జరుగుతున్న రైతు సంఘం ఆల్ ఇండియా మహాసభలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకునే విధంగా ఈ సభ జరుగుతుందని అన్నారు ఈ మహాసభలను జయప్రదం చేయడం కోసం రైతులందరూ కూడా సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం నాయకులు దేశెట్టి సత్యనారాయణ,ప్యారారం వెంకటేష్, దేవేందర్ రెడ్డి,గూదే ఎల్లయ్య,దేశమైన బాలయ్య, ముక్కర్ల బాలయ్య, కేసారం యాదయ్య,నరసింహ తదితరులు పాల్గొన్నారు



ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమామహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదు...ఉమా మహేశ్వర కాలనీ వాసులకు మేము అండగా ఉంటాం:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

సీఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధి ఉమామహేశ్వర కాలనీలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులలో హైడ్రా చేపడుతున్న చర్యల్లో భాగంగా ఉమా మహేశ్వర కాలనీ పరిస్థితిపై వస్తున్న పుకార్లను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమామహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదని, అనవసరంగా కాలనీ వాసులు భయాందోళనకు గురి కావొద్దన్నారు. ఉమా మహేశ్వర కాలనీ వాసులకు మేము అందుబాటులో ఉండి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు రియాజుద్దీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



దివంగత నేత కేఎం.పాండు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ రాజకీయ పితామహుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ కేఎం.పాండు 8వ వర్ధంతిని పురస్కరించుకొని చింతల్ కేఎం.పాండు మార్గ్ వద్ద నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన తనయుడు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వర్గీయ కేఎం.పాండు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి స్వర్గీయ కేఎం.పాండు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుచూపుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. అక్షరాస్యతతోనే పేద ప్రజల జీవితాల్లో నిజమైన వెలుగులు నిండుతాయని బలంగా విశ్వసించి, విద్యకు విశేష ప్రాధాన్యతనిస్తూ ఎన్నో కుటుంబాల జీవితాల్లో మార్పునకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న కేఎం.పాండు ఎంతోమందికి రాజకీయంగా అవకాశాలు కల్పిస్తూ, ప్రజాసేవకు మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. ఆయన ప్రజాసేవా స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగిస్తూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీల నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొని స్వర్గీయ కేఎం.పాండుకి ఘనంగా నివాళులర్పించారు.

రెడ్లరేపాకలో ధాన్యం కోనుగోలు కేంద్రం ప్రారంభం

వలిగొండ నవంబర్ 5 ప్రజాకలం:వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని,గ్రామ ఉప సర్పంచ్ కోమల్ల కుమార్,ఏపిఏం అంజయ్యతో కలిసి ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను,నాణ్యత ప్రమాణాలను పాటించి ప్రభుత్వ మద్దతూ ధరకు అమ్ముకోవాలని అన్నారు.మధ్య దళారీల మాటాలకు మోస పోకుడదని అన్నారు.కోనుగోలు కేంద్రాన్నికి ధాన్యాన్ని తీసుకోచ్చే ముందు తాలు,తేమ,లేకుండా తీసుకురావాలని కోరారు.ఏ గ్రేడ్కు రూ.2461,బి గ్రేడ్ కు 2441లకు మద్దతు ధర పొందలని,కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జువ్వగాని మధు,కందుల శివ,సిసిలు బాబు,రవీందర్,గ్రామ నాయకులు దేశబోయిన నరసింహ,సిరికొండ బిక్షపతి,షేక్ చాంద్ పాషా,దుబ్బ నరసింహ,పాశం రాజేందర్,కోమల శ్రీరాములు,దుర్గయ్య,నల్లమాస శ్రీనివాస్,కిష్టయ్య,వీబికే మార్క జంగయ్య,మహిళా సంఘం సభ్యులు జోర్క వరమ్మ,జోర్క నబిత,పాల్వంచ గీత,రైతులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు





స్టీల్ బ్రిడ్జి పనులు పరిశీలించిన సైబరాబాద్ కమిషనర్ సృజన

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) స్టీల్ బ్రిడ్జి పనులు సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన పరిశీలించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇతీ. జి.సృజన I.A.S. కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ I.A.S తో కలిసి కీలకమైన పౌర మౌలిక సదుపాయాలు,అభివృద్ధి పనులను సమీక్షించడానికి జీడిమెట్ల సర్కిల్-55 లో గురువారం ఉదయం క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. ఈపర్యటనలో భాగంగా పైప్ లైన్ రోడ్ సుభాష్ నగర్ లో నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జ్ పనులను పర్వేక్షించడం జరిగింది. స్టీల్ బ్రిడ్జ్ పనులను క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అదికారులను కాంట్రాక్తోర్ ను స్టీట్ బ్రిడ్జ్ పనుల యొక్క పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈవారంలో టౌన్ ప్లానింగ్ అధికారులు స్టీల్ బ్రిడ్జ్ ముందు ఉన్న బిల్డింగ్ లను, ఫూట్ పాత్ లను క్లియర్ చేసి ఇంజనీరింగ్ విభాగానికి అప్పగించాలని కమిషనర్ ఆదేశించారు. వీలైనంత త్వరగా స్టీల్ బ్రిడ్జ్ పనులను పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారుని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జీడిమెట్ల సర్కల్-55, డిప్యూటీ కమిషనర్ (DC) డి శంకర్ సింగ్, కొంపల్లి సర్కల్-56, డిప్యూటీ కమిషనర్ (DC) కుమారి. లావణ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ (SE), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (EE), ACP సురేందర్ రెడ్డి, మహేందర్, ఖదీణ మేనేజర్ దుర్గా ప్రసాద్, Dy EE, Dy EE, శివ ప్రకాష్ Dy.EE (SWM), కుమారి సాయి నికితాసేన్, AEE (SWM) ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



సీఐ సూర్య నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకదాసు ఉప్పలయ్య



బీబీనగర్, నవంబర్ 05 (ప్రజాకలం): పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ సూర్య నాయక్‌ను గురువారం బీఆర్ఎస్ నాయకుడు లోకదాసు ఉప్పలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్య నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. సీఐ సూర్య నాయక్ ఆయురారోగ్యాలతో ఉండాలని, మండల ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని లోకదాసు ఉప్పలయ్య ఆకాంక్షించారు.

బీహార్ ఉప ముఖ్యమంత్రిని కలిసిన గొర్రెల కాపర్ల సంఘం నేతలు



బీబీనగర్, నవంబర్ 05 (ప్రజాకలం): నిన్న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియం లో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా హాజరైన బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌ను యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుండబోయిన అయోధ్య యాదవ్, పోచంపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశం యాదవ్, పిల్లాయిపల్లి మాజీ సర్పంచ్ అందెల హరీష్ యాదవ్, ఏడు మేకల అశోక్ యాదవ్, బక్కతట్ల జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

-బీఆర్ఎస్ జిల్లా నాయకులు మల్లగారి శ్రీనివాస్



బీబీనగర్, నవంబరు 05 (ప్రజాకలం): రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మల్లగారి శ్రీనివాస్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నిరుద్యోగులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై యువత, పట్టభద్రుల్లో అసంతృప్తి ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎదురవుతున్న సమస్యలపై పట్టభద్రులు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించేందుకు కృషి చేయాలని సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని మల్లగారి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

యోగా పరిశోధనలకు ప్రత్యేక కేంద్రం

ఎయిమ్స్‌లో వైద్యులకు అవగాహన సదస్సు.. 'సమన్వయ' సంచిక ఆవిష్కరణ



బీబీనగర్, నవంబర్ 05 (ప్రజాకలం): యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంపై కలిగే ప్రభావాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసేందుకు బీబీనగర్ ఎయిమ్స్‌లో ప్రత్యేక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 3న యోగా, సమగ్ర వైద్య విధానాలపై వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించగా, 4న గురువారం పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని సీసీఆర్‌వైఎన్ సహకారంతో ఎయిమ్స్‌లోని సీసీఎంబీఐవై ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ ప్రొఫెసర్ డాక్టర్ అమిత అగర్వాల్ మార్గదర్శకత్వంలో ఇవి జరిగాయి. సదస్సులో యోగా ద్వారా క్యాన్సర్ చికిత్సలో ప్రయోజనాలు, ధ్యానం వల్ల మెదడుపై కలిగే ప్రభావం, నాడీ వ్యవస్థ, జీర్ణకోశ ఆరోగ్యం తదితర అంశాలపై నిపుణులు వివరించారు. డాక్టర్ వినయ సంగీత చికిత్సపై శిక్షణ



ఇచ్చారు. ఈ సందర్భంగా 2025--26 వార్షిక సంచిక 'సమన్వయ'ను ఆవిష్కరించి, వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కొత్త పరిశోధన కేంద్రంలో యోగా సాధన ఆరోగ్యంపై చూపే ప్రభావాలు, వ్యాధుల నివారణ, చికిత్సలో దాని ఉపయోగాలపై అధ్యయనాలు చేపట్టనున్నారు. సంప్రదాయ యోగా పద్ధతులను ఆధునిక వైద్య విధానాలతో అనుసంధానించి ఆధారాలతో కూడిన పరిశోధనలకు ప్రాధాన్యమివ్వనున్నారు.

ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వలిగొండ నవంబర్ 5 ప్రజాకలం:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నెమలి కాల్వ, నాగారం,లోతుకుంట, నర్సాయి గూడెం, వేములకొండ, దుప్పల్లి, నర్సాపురం , తుర్కపల్లి, వెల్వర్తి,రెడ్లరేపాక, దాసిరెడ్డి గూడెం, వపిల్వాన్ పురం, నాతల గూడెం, లింగరాజుపల్లి,గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రోజున ప్రారంభిం చారు. ముందుగా నాగారం, లోతుకుంట, నర్సాయి గూడెం,గ్రామాల్లో ఎంపీడీవో జలంధర్ రెడ్డి,ఏపిఏం అంజయ్య, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రైతులు మధ్యవర్తులకు ధాన్యాన్ని అమ్ముకొని మోసపోకుండా ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి సరైన మద్దతు ధర పొందాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యంకు ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటకు ఎ గ్రేడ్ కు రూపాయలు 2461/,సాధారణ రకంకు 2441/-,పొందాలంటే రైతులు వరి ధాన్యంపై నాణ్యత ప్రమాణాలు పాటించాలని,తాలు లేకుండా ధాన్యాన్ని మార్కె ట్ కు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో,మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు తిరుపతమ్మ,వివిధ గ్రామాల సర్పంచ్లు సునీత, సలేహ,రాములు,పసల జ్యోతి, ఏర్పుల వెంకటేష్,సాయి కుమార్,జావిద్, తిరు మలేష్, చముడల అనిత నర్సింగ్ రావు,బోడిగే లింగస్వామి,కోమల కుమార్,ఐకెపి సెంటర్ల ఇన్చార్జిలు పూజ,ఉమాదేవి,ధనుంజయ, అక్షిత,కొమురెల్లి, శ్రీలత,జ ంగ య్య, పద్మ, పెంటయ్య,కుమార్, నరేష్, గ్రామ స్తులు, రైతులు, మహిళ సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కవిడే సురేష్

వలిగొండ నవంబర్ 5 ప్రజాకలం:వలిగొండ మండల కేంద్రలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉదయం వైద్య సిబ్బంది ఎవరు లేకపోవడంతో,రోగులు తిరిగి వెళ్లారని,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కవిడే సురేష్, మండల అధ్యక్షుడు యాదగిరిలు అన్నారు. డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేపట్టేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళగా,అక్కడ ఆసుపత్రికి తాళం వేసి ఉందన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మండల వ్యాప్తంగా వివిధ సమస్యలతో రోగులు వస్తుంటారని,ఇక్కడ ఇద్దరు మెడికల్ ఆఫీసర్,ముగ్గురు స్టాప్ నర్సులు,ఒక ల్యాబ్ టెక్నీషియన్,అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు,అటెండర్లు, ఉన్నప్పటికీ,రోగులకు సరైన వైద్యం చేయకుండా ఆసుపత్రిని మూసివేసి ఉంచడం సరికాదన్నారు.ప్రభుత్వ డాక్టర్లే,నేరుగా ప్రైవేటు ఆసుపత్రి నడుపుకుంటూ, రోగులను ప్రైవేట్ ఆస్పత్రి వైపు పంపుతున్నారని అన్నారు.వెంటనే జిల్లా స్థాయి అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పైన దృష్టి పెట్టి,విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపైన,శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పెద్దపోయిన భీమరాజు,పాలొజు శంకరాచారి,వేముల నాగరాజు,మైసొల్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



రైతాంగ సమస్యలపై ఐక్య పోరాటం

నల్గొండలో 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

బీబీనగర్, నవంబర్ 05 (ప్రజాకలం): నల్గొండలో ఈ నెల 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం బీబీనగర్‌లోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తా నుంచి పోచంపల్లి చౌరస్తా వరకు పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. మహాసభలకు దేశవ్యాప్తంగా 950 మందికి పైగా ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ నెల 15న నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బండారు శ్రీరాములు, గాడి శ్రీనివాస్, సతీష్, కుమ్మరి రాజు, హరికృష్ణ, కనకయ్య, కొండల్, నోముల బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

- వలిగొండ తాహసిల్దార్ దశరథ నాయక్

వలిగొండ నవంబర్ 5 ప్రజాకలం:పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియకు సంబంధించి తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ దశరథ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31-10-2023,నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పట్టభద్రులు ఓటర్ నమోదు ప్రక్రియకు సంబంధించిన వివరాలను,హెల్ప్ డెస్క్ ద్వార సంప్రదించి,అవసరమైన సహాయం పొందాలని సూచించారు.అర్హులైన ప్రతి పట్టభద్రులు ఓటర్ జాబితాలో తమ పేరు నమోదు చేసుకునేలా,ఈ హెల్ప్ డెస్క్ ద్వారా సహకారం అందించినట్లు,తాహసిల్దార్ దశరథ తెలిపారు



పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి

- ప్రజాస్వామ్య బలోపేతంలో విద్యావంతుల భాగస్వామ్యం కీలకం: బీజేపీ నేత జూటూరు కీర్తిరెడ్డి

-జూబ్లీహిల్స్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం





హైదరాబాద్,
నవంబర్ 5 (ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్రంలో త్వరలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జూటూరు కీర్తిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతంలో విద్యావంతులు, మేధావుల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జూటూరు కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పరిధిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందంతో కలిసి వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న పట్టభద్రులను నేరుగా కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించడంతో పాటు వారి పేర్లను నమోదు చేయించారు. ఈ సందర్భంగా కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఓటు కేవలం ఓటు మాత్రమే కాదని, రేపటి రాష్ట్ర భవిష్యత్తును మార్చగల శక్తివంతమైన ఆయుధమని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యావంతులు, యువత చేతుల్లోనే ఉందని, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే సమగ్ర చట్టాల రూపకల్పనతో పాటు సమర్థులైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో విద్యావంతుల పాత్ర కీలకమని వివరించారు. శాసనమండలి వంటి ఎగువ సభలో ప్రజా సమస్యలకు, ముఖ్యంగా విద్యావంతులు, పట్టభద్రుల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యత లభించాలంటే అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలతో పాటు ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పరిధిలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు డిగ్రీ లేదా అంతకంటే ఉన్నత విద్యను పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్యంలో విద్యావంతుల గొంతుక బలంగా వినిపించాలంటే ఓటరు నమోదుతోనే ఆ బాధ్యతను ప్రారంభించాలని పిలుపునిచ్చారు.



రోస్టర్ పాయింట్లలో సవరణలు చేపట్టాలి

- శాస్త్రీయ గణాంకాలు, జనాభా నిష్పత్తి ఆధారంగా సామాజిక న్యాయం కల్పించాలి.

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ బక్కి వెంకటయ్య.

దుబ్బాక ప్రజాకలం నవంబర్ 05.

ఎస్సీ వర్గీకరణ, నూతన రోస్టర్ విధానంలో సవరణలు చేపట్టి అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం కల్పించాలని పలువురు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో ర్యాకం శ్రీరాములు అధ్యక్షతన రోస్టర్ పాయింట్ల సవరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఆస లక్ష్మణ్, ఎంసీఎఫ్ కోర్ కమిటీ సభ్యుడు తిరుపతయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్యతో పాటు ఇతర నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, రాజ్యాంగ నిబంధనలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కులాల వారీగా జనాభా నిష్పత్తి, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ఆయా వర్గాల ప్రాతినిధ్యం, సామాజిక వెనుకబాటుతనంపై సమగ్ర అధ్యయనం చేసిన తర్వాతే రిజర్వేషన్ల కేటాయింపులు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రోస్టర్ విధానంలో మాల సామాజిక వర్గానికి కేటాయించిన ఐదు శాతం రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్ల విషయంలో పలు అభ్యంతరాలు ఉన్నాయని తెలిపారు. ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయబద్ధమైన సవరణలు చేపట్టాలని కోరారు. ఉద్యోగ నియామకాలు, రిజర్వేషన్ల అమలులో ఏ ఒక్క సామాజిక వర్గానికీ అన్యాయం జరగకుండా పారదర్శక విధానాన్ని అనుసరించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రధాన ఉద్దేశం సామాజిక న్యాయం సాధించడమే తప్ప, ఒక వర్గానికి అన్యాయం చేయడం కాదని స్పష్టం చేశారు. అన్ని సామాజిక వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని శాస్త్రీయ గణాంకాలు, జనాభా నిష్పత్తి ఆధారంగా రోస్టర్ పాయింట్లను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. తమ అభ్యంతరాలను ఐక్యంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆస లక్ష్మణ్, దుబ్బ రాజం, జీడిపల్లి రవి, శ్రీరాములు, పోతిరెడ్డిపేట సర్పంచ్ మౌనిక, న్యాయవాది పల్లెటూరు ప్రసాద్, అందె ప్రవీణ్, తౌడ శ్రీనివాస్, ఆస బాబు, పుట్ట రాజు, దార స్వామి, కాల్వ లింగం, పి. శంకర్, బోరెం రాజేశ్వర్, దేవదాసు, పద్మయ్య, స్వామి, భాస్కర్, శివరాజం, లక్ష్మణ్, కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.



మీ సురక్ష 2.0లో భాగంగా 22 సీసీ కెమెరాల ఏర్పాటు

మల్కాజిగిరి పరిధిలో ఇప్పటివరకు 270 సీసీ కెమెరాల ఏర్పాటు.. జియో ట్యాగింగ్

మల్కాజిగిరి, నవంబరు 5 (ప్రజా కలం ప్రతినిధి): ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు నేరాల నియంత్రణ, నేర పరిశోధనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ ఆదేశాల మేరకు మల్కాజిగిరి పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

ఇందులో భాగంగా మీ సురక్ష 2.0 కార్యక్రమం కింద గురువారం విమలాదేవి నగర్, దయానంద్ నగర్ కాలనీలలో కొత్తగా 22 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. విజయ్ కుమార్, ఎస్ఐలు ఉపేందర్, కృష్ణతో పాటు పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఎస్‌హెచ్‌ఓ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సెక్టార్ ఎస్ఐలు, సిబ్బంది నిరంతరం పర్యటిస్తూ సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తున్నారు. ఈ క్రమంలో 2026 అక్టోబరు నుంచి ఇప్పటివరకు మొత్తం 270 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడంతో పాటు వాటిని జియో ట్యాగింగ్ చేశారు. కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, నేర కార్యకలాపాలను గుర్తించడంతో పాటు ప్రజలకు మరింత భద్రత కల్పించవచ్చని పోలీసులు తెలిపారు. ప్రతి కాలనీలోని నివాసితులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



శ్రమన్ దేవ్ వ్యూహంతో ఉప్పల్‌లో టీఆర్ఎస్ విస్తరణకు కొత్త ఊపు!

- ఇతర పార్టీల నుంచి టీఆర్ఎస్‌లోకి నాయకుల వలసలు..

- కల్వకుంట్ల కవిత సమక్షంలో

కండువాలు కప్పుకున్న కంచిగల్ల శైలజ, విభూది లలిత

ఉప్పల్ నవంబర్ 5(ప్రజాకలం న్యూస్)


ఉప్పల్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) బలోపేతమే లక్ష్యంగా నియోజకవర్గ ఇంచార్జి శ్రమన్ దేవ్ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఇతర పార్టీలకు చెందిన నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ విస్తరణకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కంచిగల్ల శైలజ,బీఆర్ఎస్‌కు చెందిన విభూది లలిత గురువారం టీఆర్ఎస్‌లో చేరారు.పార్టీ కార్యాలయంలో అధ్యక్షురాలు కవిత సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో వారిద్దరూ టీఆర్ఎస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత నూతనంగా చేరిన నాయకులకు స్వాగతం పలికారు.కవిత మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శ్రమన్ దేవ్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నూతనంగా పార్టీలో చేరిన వారు పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. శ్రమన్ దేవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ చేరికలు ఉప్పల్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ విస్తరణకు మరింత ఊతమిస్తున్నాయని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డాయి. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలతో నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు నాయకులు తెలిపారు.

విప్రో కంపెనీ పై వెంటనే పిసిబి వెంటనే చర్యలు తీసుకోవాలి

- మహేశ్వరం నుండి విప్రో కంపెనీ తొలగించాలి!

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విప్రో కంపెనీ?

- కాలుష్యంతో అనారోగ్యానికి గురవుతున్న విద్యార్థులు



మహేశ్వరం, నవంబర్ 5, (ప్రజా కలం)

మహేశ్వరం ప్రాంతంలో విప్రో కంపెనీ నుండి వెలువడుతున్న కాలుష్యంతో స్థానిక ప్రజలు, విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపిస్తూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీని వెంటనే ఇక్కడి నుండి తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాలుష్యంతో అనారోగ్యానికి గురవుతున్న విద్యార్థులు విప్రో కంపెనీ నుండి వస్తున్న కాలుష్యం వల్ల చుట్టుపక్కల పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని తల్లిదండ్రులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన, వాయు కాలుష్యం వల్ల పిల్లలు క్లాసుల్లో కూర్చోలేకపోతున్నారని చెబుతున్నారు. ఎన్.టి తండా, కే.సి తండా, డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు కాలుష్య బారిన పడుతున్న గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోడల్ స్కూల్ కస్తూర్బా స్కూల్, డైట్ కాలేజ్, ప్రభుత్వ ఇంటర్ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కాలుష్యానికి విద్యార్థులు బలవుతున్నారు.కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విప్రో కంపెనీపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కంపెనీని మహేశ్వరం నుండి తొలగించాలని స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు వెంటనే స్పందించి కంపెనీపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హర్షగూడ గ్రామంలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

- పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది

- దుర్వాసనతో భరించలేకపోతున్న గ్రామ ప్రజలు

- వెంటనే డ్రైనేజ్ సమస్యను పరిష్కారం చేయాలి

- మంఖల్ 67 డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు

- మెగావాత్ రవీందర్ నాయక్



మహేశ్వరం, నవంబర్ 05, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం మంఖల్ 67 డివిజన్ శంషాబాద్ జిహెచ్ఎంసి హర్షగూడ గ్రామంలో డ్రైనేజీ పొంగిపొర్లుతూ రోడ్లపైకి వస్తుండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్వాసనతో భరించలేకపోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మురుగునీరు రోడ్లపై నిలిచిపోవడంతో దోమలు పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి రవీందర్ నాయక్ మంఖాల్ 67 డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు మెగావాత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ "గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. వెంటనే జిహెచ్ఎంసి అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి" అని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిహెచ్ఎంసి అధికారులను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.



హెచ్ఎండిఏ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, నవంబర్ 5, (ప్రజా కలం)

శంషాబాద్ మండల పరిధిలోని పాలమకుల్, మేకల బండ తండా, పిల్లోనిగూడ మరియు మదనపల్లి పాత తండాలలో హెచ్ఎండిఏ నిధులతో సుమారు రూ. 2.75 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సిసి రోడ్లు కమ్యూనిటీ హాల్ నిర్మాణం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూగ్రామాలు, తండాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రజల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పిస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,Telangana -503001
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న బీఆర్ఎస్ కార్యకర్తకు సబితా ఇంద్రారెడ్డి పరామర్శ

తనయుడికి కిడ్నీ దానం చేసిన తండ్రి అంజయ్య గౌడ్‌ను అభినందించిన మాజీ మంత్రి



మహేశ్వరం, నవంబర్ 5 (ప్రజా కలం): మహేశ్వరం నియోజకవర్గ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త, మహేశ్వరం గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు అనేగోని శ్రీకాంత్ గౌడ్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఇటీవల శ్రీకాంత్ గౌడ్‌కు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగిన విషయం పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఆమె బుధవారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ గౌడ్‌కు ఆయన తండ్రి అనేగోని అంజయ్య గౌడ్ కిడ్నీ దానం చేయడం పట్ల సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తనయుడి ఆరోగ్యం కోసం తండ్రి చేసిన త్యాగం తల్లిదండ్రుల ప్రేమాభిమానాలకు, కుటుంబ బంధాల గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు. అంజయ్య గౌడ్ ఆరోగ్య పరిస్థితిని కూడా అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం కావడంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్న శ్రీకాంత్ గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు మందులు వాడుతూ, తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు అందించే ధైర్యం, సహకారం ఎంతో విలువైనవని అన్నారు. ముఖ్యంగా తండ్రి తనయుడికి కిడ్నీ దానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. శ్రీకాంత్ గౌడ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని సాధారణ జీవితాన్ని కొనసాగించాలని, తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ ముసగపాటి నవీన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్, మంత్రి రాజేష్, పీఏసీఎస్ డైరెక్టర్లు కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కటికల మహేందర్, శ్రీకర్, శ్రీశైలం, జెల్ల రాఘవేందర్, శంకర్, దయానంద్ గౌడ్, కర్రోళ్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, నవంబర్ 05, (ప్రజా కలం)
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం సార్లరావుపల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వలన శాంతి, సౌభాగ్యాలు సిద్ధించడంతో పాటు ప్రజల మధ్య సోదరభావం ఐక్యత పెంపొందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్ మాజీ జడ్పిటిసిలు, సర్పంచులుజిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఆపన్నహస్తం.. పోలీసుల మానవత్వం

- ఫిట్స్‌తో రోడ్డుపై కుప్పకూలిన వ్యక్తికి క్షణాల్లో అండగా నిలిచిన వేములవాడ పోలీసులు.

- పోలీసులకు స్థానికుల అభినందనలు

వేములవాడ నవంబర్ 05 (ప్రజా కలం ప్రతినిధి) : ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే కాదు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకోవడంలోనూ వేములవాడ పట్టణ పోలీసులు ముందున్నారు, వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్ సమీపంలో గురువారం సాయంత్రం శివ అనే వ్యక్తి అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో రోడ్డుపై కుప్పకూలిపోయాడు, ఈ ఘటనను గమనించిన విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్లు సల్మాన్, షకీల్, పంతులు నాయక్, నరేందర్, సతీష్ కుమార్, రాజ్‌కుమార్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే బాధితుడి వద్దకు చేరుకొని అత్యవసర పరిస్థితిని గుర్తించిన పోలీసులు బాధితుడికి తక్షణ సాయం అందిస్తూ ప్రథమ చికిత్స చేశారు,చేతులు, కాళ్లు రుద్దుతూ అతడికి సహాయం చేయడంతో కొద్దిసేపటికి స్పృహలోకి వచ్చాడు,విధి నిర్వహణలో ఉన్నప్పటికీ మానవతా దృక్పథంతో స్పందించి ఓ నిండు ప్రాణానికి అండగా నిలిచిన పోలీసుల తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తూ యూనిఫామ్ వెనుక మానవత్వం ఉందని చాటిన పోలీసు సిబ్బంది సేవలను అభినందించారు.



రాజన్న అభివృద్ధిలో జాప్యానికి తావులేదు

- నిర్మాణాలు వేగవంతం చేయాలి..

క్షేత్రస్థాయిలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలన.



వేములవాడ, నవంబర్ 05 (ప్రజా కలం ప్రతినిధి) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న రాజన్న ఆలయ అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం, 80 అడుగుల రహదారి నిర్మాణ పనులను గురువారం ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి నిర్మాణ పనికి కూలీల సంఖ్యను పెంచి, పనులు శరవేగంగా పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఆర్‌అండ్‌బీ అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. రాజన్న ఆలయం నుంచి మూలవాగు వంతెన వరకు చేపడుతున్న 80 అడుగుల రహదారి నిర్మాణాన్ని పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లానాయక్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, ఆర్‌అండ్‌బీ డీఈ శాంతయ్య, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి వేళ జర్నలిస్టులకు కానుకలు.

బ్యాగులు, స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.

దుబ్బాక ప్రజాకలం నవంబర్ 05.

దీపావళి పండుగను పురస్కరించుకుని రాయపోల్ మండల కేంద్రంలో గురువారం రాయపోల్ జర్నలిస్టులకు బ్యాగులు, స్వీట్లు పంపిణీ చేశారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ కానుకగా బ్యాగులు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాల రామాగౌడ్, ఉషనగల్ల స్వామి, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి, పుర్ర నర్సింలు, ఎల్లం, గొల్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- కోనరావుపేటలో రూ.95.50 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం.

- విద్యకు పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం. - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



రాజన్న సిరిసిల్ల/కోనరావుపేట, నవంబర్ 05 (ప్రజా కలం ప్రతినిధి) : ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, వసతి గదులతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.కోనరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.56 లక్షలతో నూతన వసతి గృహం, టాయిలెట్ల నిర్మాణానికి, రూ.9.50 లక్షలతో భవిత కేంద్రం, రూ.30 లక్షలతో ఐకేపీ గోడౌన్ నిర్మాణా నికి గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడంతో పాటు విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో పాటు తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తూ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులోకి వచ్చే వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కేజీబీవీ, భవిత కేంద్రం, ఐకేపీ గోడౌన్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్లు చేపూరి గంగాధర్, బొమ్మెన భాస్కర్ రావు, ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ కాశిరామ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బోయిని దేవరాజు, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, జీసీడీఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు..

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.

దుబ్బాక ప్రజాకలం నవంబర్ 05.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు సంబంధిత నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఐకేపీ సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసంపల్లి రాజు, ఏపీఎం యాదగిరి, ఏవో నరేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఉషనగల్ల స్వామి, మాజీ అధ్యక్షులు తప్పటి సుధాకర్, గ్రామ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మహిళ సమైక్య ప్రతినిధులు ప్రసన్న, రజిత, లక్ష్మి, నాయకులు శ్రీనివాస్, నర్సింగరావు, యూసుఫ్, స్వామి, కనకయ్య, కరుణాకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలతో మరింత బాధ్యత పెరిగింది.

ప్రజలకు మరింత బాధ్యతతో సేవలందిస్తాం.

రాయపోల్ కానిస్టేబుళ్లు స్వామి, వికాస్ రెడ్డి.

దుబ్బాక ప్రజాకలం నవంబర్ 05.

విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసినందుకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని రాయపోల్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుళ్లు దుంపలపల్లి స్వామి, ఘనపురం వికాస్ రెడ్డి తెలిపారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించడం ఎంతో బాధ్యతతో కూడుకున్న విషయమని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయడం తమ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తాము చూపిన అంకితభావం, క్రమశిక్షణను గుర్తించి ఉన్నతాధికారులు ప్రశంసా పత్రాలు అందజేయడం మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఈ ప్రశంసా పత్రాలు తమపై మరింత బాధ్యతను పెంచాయని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ భవిష్యత్తులోనూ మరింత నిబద్ధతతో విధులు నిర్వహిస్తామని తెలిపారు. పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. తమ సేవలను గుర్తించి ప్రోత్సహించిన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమల్‌కు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



మంత్రి దామోదర బూతు పురాణం దిగజారుడుతనానికి నిదర్శనం

హైదరాబాద్ : ఢిల్లీలోని విలాసవంతమైన హోటళ్లలో సాటి ప్రజాప్రతినిధిపై మంత్రి దామోదర రాజనర్సింహ సాగించిన బూతు పురాణం, బెదిరింపుల పర్వం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ విమర్శించారు.. ఒక సీనియర్ మంత్రి స్థాయిలో ఉండి, ప్రజలచే ఎన్నుకోబడిన జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు పై అసభ్య పదజాలంతో దూషణలకు దిగడం, రూమ్లోకి తీసుకెళ్లి కొడతానంటూ రౌడీయిజం ప్రదర్శించడం సిగ్గుచేటు. కాంగ్రెస్ పార్టీ నాయకుల నైజం, అహంకారం ఎంతటి దిగజారుడు స్థాయికి చేరాయో ఈ ఘటనతో రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టమైందని అన్నారు. సొంత నియోజకవర్గంలో కరెంట్ లేక పంటలు ఎండిపోయి రైతులు కన్నీరుమున్నీరవుతుంటే, తాగునీరు దొరక్క జనం గొంతెండుతుంటే మంత్రి దామోదరకు పట్టదు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యతను గాలికొదిలేసి, ఢిల్లీకి వెళ్లి విలాసవంతమైన హోటళ్లలో తందనాలు ఆడుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించి, కమిషన్లు వచ్చే భవనాలు, కాంట్రాక్టులకే ప్రాధాన్యమిస్తూ దోచుకుంటున్నది చాలదన్నట్లు.. పక్క నియోజకవర్గమైన జుక్కల్లోని ఇసుక రీచ్ల దందా కావాలంటూ సాటి ఎమ్మెల్యేపై ఒత్తిళ్లు తీసుకురావడం, అనుచరులను పంపడం మంత్రి స్వార్థ వ్యాపార దాహానికి నిదర్శనం. ఇసుక దందాను అడ్డుకున్నందుకు ప్రజాప్రతినిధి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించడం ఏ సంస్కృతని నిలదీసారు.అన్నదాతల గోస పట్టని పాలకులకు ఇసుక దందాలు, కమిషన్లపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలు, పంటలపై లేకుండా పోయింది. అధికారం చేతిలో ఉంది కదా అని రౌడీల్లా వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు.

దీపావళి వేడుకలను నవంబర్ 8న భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

కొత్త నోములు ప్రారంభించడానికి ఈసారి అనుకూలం కాదు: నందగిరి శ్యాం ప్రసాద్ శర్మ

గజ్వేల్,05 నవంబర్ 2026(ప్రజా కలం ప్రతినిధి):

దీపావళి పండుగను నవంబర్ 8వ తేదీ ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని గజ్వేల్ పట్టణానికి చెందిన కృష్ణ యజుర్వేద పండితులు, ప్రముఖ పురోహితులు నందగిరి శ్యాం ప్రసాద్ శర్మ సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆదివారం ఉదయం దీపావళి హారతులు నిర్వహించుకోవాలని, సాయంత్రం వేళ లక్ష్మీదేవి అనుగ్రహం కోసం ధనలక్ష్మి పూజలను నిష్ఠతో జరుపుకోవాలని తెలిపారు. ఈ ఏడాది దీపావళి విశాఖ నక్షత్రంలో వస్తున్న నేపథ్యంలో శాస్త్రోక్తంగా కొత్త నోములు, వ్రతాలు ప్రారంభించడం అనుకూలం కాదని పేర్కొన్నారు.పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలు పాటిస్తూ బాణాసంచా కాల్చాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో మిఠాయిలు పంచుకుంటూ ఆనందోత్సాహాల మధ్య భక్తిభావంతో దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.



స్పందన రాని అమిత్ షా రోడ్ షో : అద్దంకి దయాకర్

హైదరాబాద్ : రాహుల్ గాంధీ ర్యాలీ దెబ్బకు అమిత్ షా హైదరాబాద్ రోడ్లపై పడి పోటీ ర్యాలీ చేశాడు. అమిత్ షా ర్యాలీకి బీజేపీ కార్యకర్తలు, ప్రజల నుంచి కూడా స్పందన రాలేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్పై ఉందని అమిత్ షా అంటున్నాడు.. కానీ బీజేపీ క్రిటికల్ ఐసీయూలో ఉన్న విషయాన్ని గుర్తుపెట్టుకోండి. మోదీ, అమిత్ షా అనే ముసలి నక్కల పాలన పోవాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు మోదీ, అమిత్ షా ట్యాక్స్ కడుతున్నారా..? మీ పాలిత రాష్ట్రాల్లో అవినీతి అక్రమాలు జరుగుతుంటే పట్టించుకోరు.. నిజాయితీగా పరిపాలిస్తున్న రేవంత్ రెడ్డిని దింపాలని మాట్లాడుతు న్నారు.. రేవంత్ రెడ్డిని దింపడం కాదు.. కేంద్రంలో మిమ్మల్ని దింపుతాం చూసుకోండని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆరు గ్యారెంటీలను మా ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారు. కేంద్రం నుంచి పైసా సాయం కూడా చేయకుండా విమర్శలు చేస్తారా..? ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం, స్వేచ్ఛను మా ప్రజా ప్రభుత్వం ఇస్తోంది. తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనివ్వరు. తెలంగాణలో బీజేపీకి అధికారం ఎప్పటికీ సాధ్యం కాదు. ప్రధానిమోదీ నుంచి బీజేపీ ఎంపీల వరకు ప్రతి ఒక్కరూ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.